కావలెను
విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి: 34 సంచిక : 38 విశాఖపట్నం, 15 నవంబరు 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఏయూకి నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వ విద్యాలయం కొత్త చరిత్రను లిఖించింది. దేశంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు మార్గదర్శిగా నిలిచే అత్యున్నత ఘనతను సాధించింది. ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించిన నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్(ఎన్ఏఏసి) కమిటీ ఏయూకు నాక్ ఏ ప్లస్, ప్లస్ ర్యాంక్, 3.74 గ్రేడింగ్ సాధించింది. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఏయూ పీఠాచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా పీఠి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ 98 సంవత్సరాల ఏయూ చరిత్రలో సువర్ణక్షణాలతో లిఖించే రోజుగా ఇది నిలుస్తుందన్నారు. దేశంలోని అతితక్కువ విశ్వవిద్యాయాలకు అరుదుగా దక్కే అవకాశాన్ని ఏయూ సాధించిందన్నారు. దేశంలోనే అత్యుత్తమంగా నిలుస్తూ 3.74 స్కోరుని సాధించిందన్నారు.

విశ్వవిద్యాలయాల విభాగంలో దేశంలో ఇప్పటి వరకు కేవలం మూడు వర్సిటీలు మాత్రమే 3.70 స్కోరును దాటాయని,పీటిలో 3.74 స్కోర్‌తో ఏయూ ఒకటన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఓవరాల్ విభాగంలో మెదటి 100 స్థానాలలో నిలచి నాక్ స్కోర్‌లో 3.74 స్కోర్ కలిగిన ఏకైక వర్సిటీగా ఏయూ ఉందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు రానున్న 7 సంవత్సరాలకు అమలులో ఉంటుందన్నారు. క్వాలిటేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా నాక్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఏయూలో ప్రతి విభాగాన్ని, సమాచారాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అందించిన ర్యాంకింగ్‌గా ఇది నిలుస్తుందన్నారు. 2030 సంవత్సరం వరకు నాక్ గుర్తింపును ఏయూ కలిగి ఉంటుందన్నారు

విదేశాలలో ఏయూ క్యాంపస్ స్థాపించే అవకాశం

అత్యుత్తమ నాక్ ర్యాంక్ ఫలితంగా ఏయూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ హోదాకు దరఖాస్తు చేసే అవకాశం సాధించిందన్నారు. అదే విధంగా ఏయూకి విదేశాలలో సైతం తమ క్యాంపస్‌ను ప్రారంభించే అవకాశం లభిస్తుందన్నారు. రీసెర్చ్ నిధులు మంజూరుకు ఈ ర్యాకింగ్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో విదేశీ విద్యార్థులు సైతం పెద్దసంఖ్యలో ఏయూలో చేరడానికి ఆసక్తి చూపుతారన్నారు.

రాష్ట్రానికే గర్వకారణంగా నేడు ఏయూ నిలుస్తోందన్నారు. నాక్‌లో ఏయూ సిజపిఏ ఐఐఎస్‌ఈ బెంగళూరు ని దాటేసిందన్నారు. రానున్న కాలంలో ఏయూ మరిన్ని సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. ప్రస్తుతం సాధించిన స్కోర్‌ని నిలుపుకుంటూ, రోల్ మోడల్‌గా నిలుస్తున్న ఏయూ మరింత శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు.

ఏడు అంశాలపై అధ్యయనం

నాక్ కమిటీ ఏయూలో సందర్శించిన సమయంలో ఏడు అంశాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తుందన్నారు. కరికులం, టీచింగ్-లెర్నింగ్, రీసెర్చ్, స్టూడెంట్ సపోర్ట్-స్టూడెంట్ ప్రోగ్రెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గవర్నెన్స్-లీడర్‌షిప్, ఇనిస్టిట్యూషన్ బెస్ట్ ప్రాక్టీసెస్ అనే అంశాలను పరిశీలించిందన్నారు. ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు బోధిస్తున్న గ్రీన్ కెమిస్ట్రీని నాక్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారన్నారు. విద్యార్థులకు టీచింగ్, ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్స్, వసతులు, ఉన్నత విద్యకు మార్గనిర్దేశం- అవకాశాలు పరిశీలించి మెరుగైన మార్కులను నాక్ అందించిందన్నారు. నాడు-నేడు పథకం స్ఫూర్తితో ఏయూలో చారిత్రక, పురాతన భవనాలను పరిరక్షించడం, సంరక్షించడంలో చేసిన కృషిని, మౌళిక వసతులను పూర్తిస్థాయిలో పరిశీలించి మార్కులను అందించారన్నారు. ఇనిస్టిట్యూషనల్ బెస్ట్ ప్రాక్టీసెస్ విభాగంలో ఏయూలో స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్- ఆ హబ్, విద్యార్థులు ఓవరాల్ డెవలప్‌మెంట్‌కి ఉపయుక్తంగా యోగా-క్రీడలు-సైకలాజికల్ కౌన్సెలింగ్ సెంటర్లను పరిశీలించి అత్యుత్తమ మార్కులను అందించారన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి 2019లో తొలిసారిగా ఏయూకు వచ్చిన సందర్భంలో వేదికపై చెయిర్ ప్రొఫెసర్ (మిగతా 2లో)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ముగిసింది : ప్రధాని

ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ పాలన ముగిసిందని, ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ తన స్థానాన్ని కూడా కోల్పోతారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని ముంగేలి జిల్లాలో జరిగిన ర్యాలీలో పాల్గొని ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ తన సొంత పార్టీ సీనియర్ నేతలనే పట్టించుకోలేదని, అలాంటిది ప్రజలను వారిచ్చిన వాగ్దానాలను ఎలా నెరవేరుస్తుందని ప్రధాని ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పుడు కాంగ్రెస్ పాలన ముగిసిందని ఆ పార్టీ అధిష్ఠానానికి కూడా అర్థమైందని అన్నారు. ఢిల్లీకి చెందిన కొంతమంది జర్నలిస్టు మిత్రులు, రాజకీయ విశ్లేషకులు ప్రస్తుత ముఖ్యమంత్రి (బాఘెల్) తన సొంత స్థానమైన పటాన్ నియోజకవర్గంలోనే ఓటమి చవిచూస్తారని తనకు చెప్పినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ దౌర్భాగ్య పాలనకు ఛత్తీస్‌ఘఢ్ ప్రజలు చరమగీతం పాడబున్నారని ప్రధాని జోస్యం (మిగతా 2లో)

జగనన్న విద్యాకానుకలో రూ.120 కోట్ల స్కాం

ఏపీలో వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న కుంభకోణాలు, అక్రమాలను రోజుకొకటి చొప్పున బయటపెడతామని వారం రోజుల క్రితం ప్రకటించిన జనసేన నేత నాదెండ్ల మనోహర్ ఇవాళ మరో సంచలన ఆరోపణ చేశారు. విద్యా శాఖలో ఓ స్కామ్ కు సంబంధించిన వివరాలను ఆయన ఇవాళ బయటపెట్టారు. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు ఇచ్చే జగనన్న విద్యా కానుకలో రూ.120 కోట్లు దారి మళ్ళినట్లు నాదెండ్ల ఇవాళ ఆరోపించారు.

ఇటీవల ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఎన్నికల్ట్ మెంట్ డైరెక్టరేట్ 5 కంపెనీలపై దాడులు చేసిందని, ఢిల్లీలో తీగ లాగితే ఆంధ్ర ప్రదేశ్ లో డొంక కదిలిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. (మిగతా 2లో)

ఢిల్లీ పబ్లిక్ స్కూలును సందర్శించిన బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసేలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం ఉక్కునగరంలో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మీద విద్యార్థులు, వారి తల్లి దండ్రులు,ఉపాధ్యాయ సిబ్బంది నుండి ఫిర్యాదులు వచ్చిన నేపద్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కులు పరిరక్షణ కమిషన్ వైర్ పర్సన్ కేసలి అప్పారావు జిల్లా స్థాయి అధికారులతో కలిసి ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది ,తల్లి దండ్రులు మరియు విద్యార్థులు తో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ అందరితో స్నేహ పూర్వక వాతావరణంలో విద్యను అందించాలని ,బాలలు హక్కులు ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోబడును అని తెలిపారు. మళ్ళీ ఫిర్యాదులు వస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశాలు జారీ (మిగతా 2లో)

విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన రాజశ్యామల ఎంటర్ టైన్ మెంట్స్ చిత్ర బృందం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజశ్యామల బ్యానర్‌పై తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెంబరు. - 2 సినిమాకి పేరు ఖరారైంది. రాజశ్యామలా అమ్మవారి నిత్య ఉపాసకులు, విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి సమక్షంలో మహేంద్రగిరి వారాహి అనే పేరుతో సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు చిత్ర బృందం మంగళవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించింది. హీరో సుమంత్, హీరోయిన్ మీనాక్షి, చిత్ర దర్శకులు జాగర్లపూడి నంతోష్, నిర్మాత కాలిపు మధు తదితరులు రాజశ్యామల అమ్మవారి ఆలయంలో పూజలు చేసి, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసారు. రాజశ్యామల అమ్మవారితో వారాహి అమ్మవారికి ఉన్న అనుబంధం గురించి చిత్ర బృందం స్వాత్మానందేంద్ర స్వామిని అడిగి తెలుసుకుంది. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను రూపొందిస్తున్నామని చిత్ర దర్శకులు జాగర్ల పూడి సంతోష్ తెలిపారు. మహేంద్రగిరి వారాహి చిత్రానికి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్నామని అన్నారు. రాజశ్యామల ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై చిత్ర నిర్మాణం జరుగుతోందని, రాజశ్యామల అమ్మవారు కొలువుదీరిన ఆలయం విశాఖ శారదాపీఠంలోనే ఉన్నందున అమ్మవారి అనుగ్రహం కోసం ఇక్కడకు వచ్చామని అన్నారు. ఈ ఏడాది జూన్ నెలలో షూటింగ్ ప్రారంభమైందని, త్వరలో చిత్ర నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. మహేంద్రగిరి వారాహి చిత్ర ఇతివృత్తాన్ని స్వరూపానందేంద్ర స్వామికి వివరించి ఆశీస్సులు అందుకున్నామని అన్నారు. రాజశ్యామల ఎంటర్టైన్మెంట్స్. ట్యానర్ క్రింద చిత్రీకరిస్తున్న (మిగతా 2లో)

విశాఖలో భారత్- ఆసీస్ టి20 మ్యాచ్ నేటినుంచి టికెట్ల అమ్మకాలు



సామాజిక పెన్షన్ల విధానం సబబే: హైకోర్టు

ఏపీలో సామాజిక పెన్షన్ల పంపిణీ విషయంలో హైకోర్టులో దాఖలైన ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యం విషయంలో ప్రభుత్వానికి ఊరట లభించింది. భారీ ఎత్తున ఇస్తున్న సామాజిక పెన్షన్లు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం గతంలో తీసుకున్న ఓ నిర్ణయాన్ని సమీక్షించేందుకు హైకోర్టు నిరాకరించింది.

ఈ మేరకు పిల్ పై జోక్యం చేసుకునేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో పెన్షన్ల పంపిణీ విషయంలో ప్రభుత్వ విధానానికి మద్దతు లభించినట్లయింది.

ఏపీలో ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా పెన్షన్లను పంపిణీ చేస్తోంది. ఇందులో వృద్ధులతో పాటు వితంతువులు, ఒంటరి మహిళలు ఇలా వేర్వేరు కేటగిరీల లబ్ధిదారులు కూడా ఉంటున్నారు. అయితే ఒకే కుటుంబంలో ఇలా ఒకటి కంటే ఎక్కువ మంది లబ్ధిదారులుంటే ఏం చేయాలన్న దానిపై 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. ఒకే కుటుంబంలో ఎంతమంది పెన్షన్ లబ్ధిదారులున్నా ఒకరికి మాత్రమే పెన్షన్ ఇచ్చేలా నిబంధనల్ని మార్చింది. ఈ మేరకు 2019 డిసెంబర్ లో జీవో నంబర్ 174 జారీ చేసింది.

దీంతో ఒకే కుటుంబంలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు రాకుండా పోయాయి. వారు పెన్షన్లకు అర్హులైనప్పటికీ ఒకే కుటుంబంలో మరొకరికి పెన్షన్ లభిస్తున్నప్పుడు వీరికి పెన్షన్ లభించే అవకాశం లేకుండా పోయింది. దీనిపై వారు అప్పటి నుంచీ పోరాడుతూనే ఉన్నారు. ఇదే అంశంపై హైకోర్టులో ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ప్రభుత్వం ఇచ్చే సామాజిక పెన్షన్లు పొందే అర్హత ఉన్నప్పటికీ ఒకే కుటుంబంలో ఉన్నారన్న కారణంతో వీరికి ప్రయోజనం నిరాకరించడం సరికాదని పిటిషనర్ అభ్యంతరం తెలిపారు.

ఈ పిటిషన్ పై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు... ఇది ఆర్థికపరమైన అంశాలతో కూడిన నిర్ణయమని అభిప్రాయపడింది. అలాగే విధానపరమైన నిర్ణయమని కూడా తెలిపింది. ఇందులో జోక్యం చేసుకునేందుకు హైకోర్టు ధర్మానసం నిరాకరించింది. దీనిపై నిర్ణయాన్ని ప్రభుత్వ విచక్షణకే వదిలిపెడుతున్నట్లు తెలిపింది. దీంతో పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల ఆధారంగానే ఉంటుందని తేల్చిచెప్పినట్లయింది.

యోగా చేయండి- ఆరోగ్యంగా ఉండండి
కరోనా అనంతరం చాలామంది ఊపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది అకస్మాత్తుగా ప్రాణాలు కూడా విడుస్తున్నారు.
ఈ సమస్యకు యోగా చక్కటి పరిష్కారం సూచిస్తుంది.
క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఊపిరితిత్తులు క్రమమైన శ్రమకులోనై అక్కడ ఉన్నక్షీములు తొలగిపోవడమే కాకుండా రక్తప్రసరణ క్రమబద్ధమై గుండెకు బలం చేకూరుతుంది.
సుమారు 35 ఏళ్లగా విశాఖపట్నంలో వేలాదిమందిని యోగాద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న
పతంజలి యోగా కేంద్రం సందర్శించండి
పతంజలి యోగా కేంద్రం
చిరునామా: సత్యసాయి ఆర్మీ ఎదురుగా, కళ్యాణ్ మెస్ ప్రక్కన, ఉషోదయ జంక్షన్, ఎంవిపీ కాలని, విశాఖపట్నం.
యోగా గురువులు: శ్రీ ఘట్టి వేద భాస్కరం
సెల్: 9440038250

యోగా టీచర్లుగా శిక్షణ పొందండి
ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా సర్టిఫికేట్ పొందండి.

బాలల హక్కుల వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంపీ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ మరియు ఏపీ క్రాప్ చైల్డ్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ వారు రూపొందించిన గోడపత్రికను ఎంపీ డాక్టర్ బి.సత్యవతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మంగళవారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాలల హక్కులను పరిరక్షించాలన,నే ఉద్దేశంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా బాలల కొరకు మాత్రమే అమలు చేస్తున్నారని తెలిపారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలు బాల బాలికలు అందరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించి తద్వారా జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. నవంబర్ 14 నుండి 20 వరకు కూడా రాష్ట్రవ్యాప్తంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధిద్దాం బాలల హక్కులను పరిరక్షిద్దాం అని నినాదంతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా అవి పొందే విధంగా కృషి చేస్తామని జిల్లా ఆర్టియి ఫోరం కన్వనర్ ఎం నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

ఘనంగా బాలల దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కళావేదిక 30వ వార్షికోత్సవం పురస్కరించుకొని, బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

నగరంలోని 15 పాఠశాలల నుంచి 40 మందిని ఎంపిక చేసి, వివిధ కళలలో ప్రతిభ కనబరచిన బాలబాలికలకు ఒక జ్ఞాపిక, ప్రశంస పత్రం, మెడల్ బహూకరించడం జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ DVSS సోమయజులు విచ్చేసి బాల బాలికలను, అభినందనలు తెలియ చేస్తూ వారిని కొనియాడారు. వారు ప్రదర్శించిన వివిధ నృత్యాలు, యోగసనాలు, కరాటే మొదలగు అంశాలను చక్కగా అందరినీ ఆకట్టుకున్నాయి అని, కళావేదిక గత 30 సంవత్సరాలుగా నిరంతరాయం గా కళలను ప్రోత్సహించడం చాలా సంతోషదాయకం అని తెలిపారు.

ఈ సందర్భంగా వాకర్ కమల్ బైద్ ని కళావేదిక గౌరవ అధ్యక్షులు గా నియమిస్తూ వారిని సత్కరించారు.

ఈ కార్యక్రమం లో ప్రముఖ బిల్డర్ ధనంజయ బిల్డర్స్ రుద్రరాజు రామకృష్ణం రాజు మరియు భాషా ప్రవీణ మల్లాది సోమేశ్వర శర్మ పాల్గొన్నారు.

కళావేదిక వ్యవస్థాపకులు డా: నండూరి రామకృష్ణ అధ్యక్షత వహించగా కార్యదర్శి శ్రీమణి కోశాధికారి Dr.B. రజని కార్యక్రమం ను నిర్వహించారు. వందన సమర్పణ అరుణం శ్రీనివాస్ చేసారు.పిల్లలు అందరూ తల్లితండ్రు లతో రావడం విశేషం.

విశాఖలో భారత్- ఆసీస్ టి20 మ్యాచ్ నేటినుంచి టికెట్ల అమ్మకాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వన్డే వరల్డ్కప్ ముగిసిన వెంటనే భారత్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఇందులో తొలి మ్యాచ్ సాగరతీరం విశాఖపట్నం వేదికగా జరుగుతుంది. మధురవాడలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ%--%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ భారత్, ఆస్ట్రేలియా టీ20 అంతర్జాతీయ మ్యాచ్ కోసం 15, 16 తేదీల్లో టికెట్ల అమ్మకాలు జరుగుతాయ్. బుధవారం ఉదయం 11 గంటల నుంచి పేటీఎం లింక్ ద్వారా ఆన్లైన్లో టికెట్లను విక్రయిస్తున్నట్టు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ప్రకటించింది.

ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్రెడ్డి మాట్లాడతూ.. ' నవంబర్ 15, 16 తేదీల్లో ఆన్లైన్ వేదిక.. అదే విధంగా నవంబర్ 17, 18 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి ఆఫ్లైన్లో టికెట్ల అమ్మకాలు జరుగుతాయ్' అని తెలిపారు. ఆఫ్లైన్ టికెట్ల విక్రయాల కోసం విశాఖలో పలు ప్రాంతాలను నిర్ణయించామన్నారు. పీఎం పాలెంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ%--%వీడీసీఏ క్రికెట్ స్టేడియం 'బీ' గ్రౌండ్, వన్టౌన్లో ఉన్న ఇందిర ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, గాజువాక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా ఆఫ్లైన్లో టికెట్లను విక్రయిస్తామని గోపీనాథ్ రెడ్డి వివరించారు. రద్దీ నియంత్రణ కోసమే మూడు చోట్లా తగిన భద్రతా ఏర్పాట్ల మధ్య టికెట్ల అమ్మకాలు జరుగుతాయన్నారు.

టికెట్ల ధరలు ఇలా.. రూ. 600, రూ. 1,500, రూ. 2000, రూ. 3,000, రూ. 3,500, రూ. 6000 రేట్లతో టికెట్లు అందుబాటులో ఉంటాయని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ పేర్కొంది. ఆన్లైన్లో టికెట్ల కొనుగోలు చేసినవారు వన్టౌన్లో ఉన్న ఇందిర ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, గాజువాక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో 22వ తేదీ వరకు, అదే విధంగా విశాఖపట్నం పీఎం పాలెంలో ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలోని 'బి' గ్రౌండ్లో ఉన్న కౌంటర్లలో 23వ తేదీ వరకు రెడీమ్ చేసుకోవచ్చునని చెప్పారు అసోసియేషన్ అధికారులు.

వెదురుపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆకస్మిక పర్యటనలో భాగంగా కసింకోట మండలం వెదురుపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించారు, రక్తహీనతతో ఉన్న పిల్లలను గుర్తించడంలో భాగంగా పాఠశాల విద్యార్థుల్లో రక్తహీనత గల విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకుని వారు రక్తహీనత సంబంధించి మాత్రలు ఏ విధంగా వాడుతున్నారు, వారిపై తీసుకుని శ్రద్ధ గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఎల్ఐపి లో విద్యార్థుల ప్రావీణ్యతను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు ప్రావీణ్యత గుర్తించి వారిని అభినందించారు. కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఒక్క రైతు కూడా నష్టపోకూడదు

విజయనగరం: ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా, అత్యంత పకడ్బంధీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు.

త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై గ్రామ వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సహాయకులకు స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, రైతు శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బంధీగా రూపొందించిందని తెలిపారు. రైతు ఎంతో కష్టపడి పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరను ఇవ్వడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ, సజావుగా ప్రక్రియను నిర్వహించాలని కోరారు. ఎట్టిపరిస్థితిలోనూ దళారులను, మధ్యవర్తులను దరిచేరనీయ వద్దని స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియ షెడ్యూలింగ్ నుంచి రసీదు ఇచ్చేవరకు ఐదు దశల్లో జరుగుతుందని, ప్రతీ దశనూ పారదర్శకంగా, పకడ్బంధీగా నిర్వహించాలని సూచించారు. తీసుకున్న ధాన్యానికి ఎఫ్.టి.ఓ తయారైన తరువాత, ఆ ధాన్యంతో రైతుకు సంబంధం ఉండదని, అక్కడినుంచి ప్రభుత్వానిదే బాధ్యత అని స్పష్టం చేశారు.

ఈ క్రాప్ ఆధారంగానే ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. రైతులు ఎంత ధాన్యం తెచ్చినా కొనుగోలు చేసేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ ఏడాది కొన్నిచోట్ల అననుకూల వాతావరణం వల్ల పంట ఎండిపోయిందని, ఇబ్బందికర పరిస్థితి ఉందని జెసి చెప్పారు. రైతుకు మేలు జరిగేలా షెడ్యూలింగ్ ప్రక్రియ చేపట్టి, ఆలస్యం చేయకుండా ధాన్యాన్ని తరలించాలన్నారు. ధాన్యం తరలించే ప్రతీ వాహనానికి జిపిఎస్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. రైతులు తామే గోనె సంచులను, వాహనాలను సమకూర్చుకుంటే, వాటి డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. కొనుగోలు పూర్తి అయిన వారం రోజుల్లోనే ధాన్యం డబ్బులు జమ చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో తాశిల్దార్లు, ఏఓలను, నియోజకవర్గ స్థాయిలో ఎస్డిసిలను ప్రత్యేకాధికారులుగా నియమించినట్లు తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఏమైనా సందేహాలు తలెత్తితే, జిల్లా అధికారులను లేదా జిల్లా స్థాయి కాల్ సెంటర్ను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లా డివిజన్, మండల స్థాయితో బాటు, ఆర్బికె స్థాయిలో కూడా శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు జెసి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి మధుసూదనరావు, సివిల్ సప్లయిస్ డిఎం మీనా కుమారి, వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, జిల్లా సహకార అధికారి రమేష్, మార్క్ఫెడ్ డిఎం విమల, ఇతర అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్టీఎస్ రోడ్డు విస్తరణలో అభ్యంతరాలు తెలపండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాల సంస్థ 8వ జోన్ పరిధిలోని సింహాచలం గోశాల జంక్షన్ నుండి అడవివరం జంక్షన్ వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 100 అడుగుల వెడల్పు గల బి ఆర్ టి ఎస్ క్యారిడార్ రహదారిని విస్తరణలో సంబంధించిన సర్వే నెంబరు వివరాలను జివిఎంసి 8వ జోనల్ కార్యాలయం లోను, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోనూ జాబితాను ప్రదర్శించదమైనదని, వాటిపై అభ్యంతరాలు, సూచనలను సంబంధిత నిర్వాసితులు తెలియజేయాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

బిఆర్టిఎస్ విస్తరణ నిర్వాసితులుగా 267 మందిని గుర్తించామని, వారి పేర్లు, ఫోన్ నెంబర్లతో తోపాటు కోల్పోయిన నిర్వాసితుల వివరాలను ఈ ప్రదర్శనలో ఉంచినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు సంబంధించిన అంశాలతో అభ్యంతరాలు ఉంటే ఈరోజు నుండి 15 రోజుల్లోగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలో గాని జూన్ 8 వేపగుంట జోనల్ కార్యాలయంలో గాని తెలియజేయవలసినదిగా పేర్కొన్నారు. అభ్యంతరాలను పరిగణనలోనికి తీసుకున్న అనంతరం వాటి ఆధారంగా నిబంధన ప్రకారం టిడిఆర్ బాండ్లను జారీ చేయబడతాయని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఏయూకి నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్

కలిగిఉండటంపై మాట్లాడారని, దాని ప్రాముఖ్యతను వివరించారన్నారు. నాటి సిఎం మాటలను కార్యరూపంలో చూపుతూ ఏయూలో నేడు అమలు చేయడంతో, ఐఓసిఎల్, ఆర్ఐఎస్ఎల్, జి.ఎం.ఆర్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు, రెండు విదేశీ సాఫ్ట్వేర్ సంస్థలు సైతం చెయిర్ ప్రొఫెసర్లను అందించగా మెత్తం 16 చెయిర్ ప్రొఫెసర్లు కలిగి ఉండటం నాక్ కమిటీ ఎంతో ప్రశంసించిందన్నారు. ఏయూని పరిశ్రమలతో అనుసంధానం చేయడం, 16 చెయిర్ ప్రొఫెసర్లను కలిగి ఉండటాన్ని అభినందించారు. ముఖ్యమంత్రి ఆలోచనను ఆచరణలో పెట్టడం, దీనిని నాక్ ప్రశంసలు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఇతర విశ్వవిద్యాలయాలు దీనిని అనుసరించాలని నాక్ సభ్యులు సూచించారన్నారు. ఏయూలో నెలకొల్పిన సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ త్రివిధ దళాలతో చేసుకున్న ఎంఓయూలు, దేశ వ్యాప్తంగా విభిన్న రక్షణ రంగ సంస్థలతో అనుసంధానంగా సైనికుల విద్యోన్నతికి అందిస్తున్న కోర్సులను నాక్ బృందం ఆశ్చర్యం, సంతోషం వ్యక్తం చేసిందన్నారు.

శతాబ్ది ఉత్సవాలకు కొత్త శక్తి

త్వరలో శతాబ్ది ఉత్సవాలను జరుపుకోనున్న ఏయూకి నాక్ ర్యాకింగ్ కొత్త శక్తిని అందిస్తుందన్నారు. త్వరలో శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం కానున్న సమయంలో ఇటువంటి అత్యుత్తమ స్థానాన్ని ఏయూ సాధించడం అందరికీ ఎంతో సంతోషాన్ని, స్ఫూర్తిని కలిగించిందన్నారు.ఖేలో ఇండియాలో 37.5 కోట్ల నిధులతో క్రీడా వసతుల కల్పనకు ఇటీవల ఆమోదం తెలుపుతూ తమకు ఉత్తర్వులు రావడం జరిగిందన్నారు. జనవరి నెలలో నేషనల్ యూత్ కన్వెన్షన్కి ఏయూ ఆతిధ్యం ఇస్తోందన్నారు.

నాక్ ర్యాకింగ్ సాధనలో విద్యార్థులు, ఉద్యోగులు, పరిశోధకులు అందరి భాగస్వామ్యం ఉందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా నాక్ సాధన కోసం తీవ్రంగా కృషిచేసామన్నారు. సమిష్టిగా అందరి సహకారంతో దీనిని నేడు సాధించామన్నారు.

కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య డి.లలిత భాస్కరి,ఓఎస్డి ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్, డీన్లు, అధికారులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయంలో పండుగ వాతావరణం

ఆంధ్రవిశ్వవిద్యాలయం నాక్ ఏ ప్లస్, ప్లస్ గ్రేడ్ని సాధించడం పట్ల ఏయూలో పండుగ వాతావరణం నెలకొంది. వర్సిటీ కళాశాలలు,విభాగాలో వేడుకలు జరుపుకున్నారు. ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. విశ్వవిద్యాలయం ఏ మూలన చూసిన పండుగ వాతావరణం వెల్లివిరిసింది.

ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ముగిసింది : ప్రధాని

చెప్పారు. ఐదేళ్ల పాటు రాష్ట్ర ప్రజలను దోచుకున్న కాంగ్రెస్ పాలకులను సాగనంపే సమయం ఆసన్నమైందని అన్నారు.

మోడీ కులాన్ని కూడా ద్వేషిస్తున్నారు : కాంగ్రెస్ పార్టీ తనను ఎంతగా ద్వేషిస్తోందంటే.. మొత్తం రాష్ట్రంలోని ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)ను తన మీద ద్వేషంతో అవమానిస్తున్నారని ప్రధాని అన్నారు. "కాంగ్రెస్ మోడీని ద్వేషిస్తుంది. అంతేకాదు, వారు మోడీ కులాన్ని కూడా ద్వేషించడం ప్రారంభించారు. గత కొన్ని నెలలుగా, మోడీ పేరుతో మొత్తం ఓబిసి సమాజాన్ని కాంగ్రెస్ అవమానపరుస్తోంది. కోర్టు ఆదేశించిన తర్వాత కూడా ఆ పార్టీ క్షమాపణలు చెప్పడానికి నిరాకరించిందని గుర్తుచేశారు.

రాష్ట్రంలోని బాఘెల్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి ఓబీసీ సామాజికవర్గంపై ఎంత ద్వేషం ఉందో ఇదో ఉదాహరణ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానించింది కాంగ్రెస్సేనని, బాబాసాహెబ్ రాజకీయాలను అంతం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని ప్రధాని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఓటు బ్యాంకు గురించి మాట్లాడిన ప్రధాని మోదీ.. ఓటు బ్యాంకు, బుజ్జగింపుల కోసం కాంగ్రెస్ ఏమైనా చేయగలదని అన్నారు.

మొత్తం ఛత్తీస్గఢ్లో రెండు దశల్లో ఓటింగ్ జరగనుంది. వీటి ఫలితాలు డిసెంబర్ 3న వెల్లడికానున్నాయి. 20 స్థానాలకు మొదటి దశ పోలింగ్ గత వారం ముగిసింది. రాష్ట్రంలోని మిగిలిన 70 స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరగనుంది. ఛత్తీస్గఢ్లో ఇప్పటికే ఎన్నికల నియమావళి అమల్లో ఉంది.

జగనన్న విద్యాకానుకలో రూ.120 కోట్ల స్కాం

ఉత్తరాంధ్ర నుంచి వయా తాడేపల్లి మీదుగా రాయలసీమకు ఇవి చేరాయా? అని ఆయన ప్రశ్నించారు. నిధులు ఎలా దారి మళ్ళాయి అనేదానిపై ఈడీ సమగ్ర విచారణ మొదలుపెట్టిందన్నారు.ఈ స్కాంలో 5 కంపెనీలు సిండికేట్ గా మారాయి అనేది అర్థం అవుతోందన్నారు.

జగనన్న విద్యా కానుకలో భాగంగా ప్రభుత్వం నాసిరకం బూట్లు, చిరిగిపోతున్న బ్యాగులు ఇస్తోందని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. కమిషన్ల కోసం ప్రభుత్వ పెద్దలు లాలూచీపడ్డారని, ఇప్పటి వరకూ జగనన్న విద్యా కానుక పేరుతో రూ.2400 కోట్లు నిధులు వెచ్చించారన్నారు. ఈ 5 కంపెనీలు వెనక ఎవరు ఉన్నారు? పేద విద్యార్థుల పేరుతో కోట్లు దోచేస్తున్నారని నాదెండ్ల నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నది 35 లక్షల మంది విద్యార్థులని, అయితే జగనన్న విద్యా కానుకకు పర్చేజ్ ఆర్డర్ పెట్టింది 42 లక్షలన్నారు. ఈ వ్యత్యాసంలో ఉన్న మొత్తం ఎటు పోతుందని అడిగారు.

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి మాత్రం పెద్ద మాటలు చెబుతూ క్వాలిటీ వాల్ అని విద్యార్థులను మభ్యపెడుతున్నారని నాదెండ్ల ఆరోపించారు. గోడ మీద చూపించే వాటికీ విద్యార్థులకు ఇచ్చే బూట్లు, బ్యాగులకు సంబంధం లేదన్నారు. ఎడమ కాలుకి 3వ నెంబర్ సైజ్, కుడి కాలుకి 5వ నెంబర్ సైజ్ షూస్ ఇస్తున్నారన్నారు. క్లాస్ వార్ అని చెప్పే జగన్ పేద విద్యార్థుల పేరుతో కోట్లు మళ్లిస్తున్నారని, పేద విద్యార్థులను, వారి తల్లితండ్రులను మోసం చేస్తున్నారన్నారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూలును సందర్శించిన బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి

చేశారు. ప్రిన్సిపల్ వ్యవహార తీరుమీద కమిషన్ చైర్మన్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ ఎం.ఆర్.ఎల్ .రాధ,జిల్లా విద్యా శాఖ అధికారి లంక చంద్రకళ ,ఉప విద్యా శాఖ అధికారి ఏ.గౌరీ శంకర్,జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం రమేష్, సిబ్బంది బీ మమత పాల్గొన్నారు.

విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన రాజశ్యామల ఎంటర్ టైన్ మెంట్స్ చిత్ర బృందం

సినిమాల్లో మహేంద్రగిరి హలాహి రెండవ చిత్రమని నిర్మాత కాలినపు మధు తెలిపారు. రాజశ్యామలని నిత్యం ఉపాసించే తాను అమ్మవారి అనుగ్రహం, పీఠాధిపతులు ఆశీస్సుల కోసం ఇక్కడకు రావడం సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. చిత్రం విజయవంతమైన అనంతరం మళ్ళీ విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శిస్తామని పేర్కొన్నారు. చిత్ర బృందాన్ని పీఠాధిపతులు శాలువాతో సత్కరించారు.

16న జడ్పీ వైస్ ఛైర్ పర్సన్ ఎన్నిక

జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు విశాఖపట్టణం జిల్లా పరిషత్ వైస్ ఛైర్ పర్సన్ ఎన్నికను ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు తెలిపారు. ఎన్నికల నియమావళిను అనుసరిస్తూ ఆ రోజు ఉదయం 11.00 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు వివరాలను వెల్లడిస్తూ ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 15-11-2023

భగవంతుని పూజించాలంటే ధనం అవసరం లేదు!

భక్తి-రసామృత-సింధు లో ఒక కథ ఉంది... కథ కాదు సత్యం!

అక్కడ ఈవిధంగా వివరింపబడింది. ఒక బ్రాహ్మణుడు - అతను గొప్ప భక్తుడు. అతనికి ఎప్పుడూ చాలా మెరుగైన సేవ, అర్చన, ఆలయ పూజలలో చేయాలని ఉండేది.

కానీ అతని వద్ద ధనం లేదు. కానీ ఒక రోజు అతను భాగవత ప్రవచనము లో కూర్చుని ఉన్నాడు. మరియు అతను అప్పుడు విన్నాడు. 'కృష్ణుడిని మనస్సులోనే పూజించవచ్చు!' అని. కావున అతను ఈ అవకాశం తీసుకున్నాడు! ఎందుకంటే అతను చాలా రోజుల నుంచి ఆలోచిస్తున్నాడు 'కృష్ణుడిని చాలా బ్రహ్మాండంగా ఎలా పూజించాలి, అని!' కానీ అతని వద్ద ధనం లేదు.

కావున అతను, ఈ సూచన తెలుసుకున్నప్పుడు, కృష్ణుడిని ఒకరు మనస్సులోనే పూజించవచ్చు అని, గోదావరి నది లో స్నానం చేసిన తరువాత, అతను ఒక చెట్టు కింద కుర్చున్నాడు. అతని మనస్సులో అతను ఒక బ్రహ్మాండమైన సింహాసనాన్ని నిర్మిస్తున్నాడు, నగలతో అలంకరించి మరియు విగ్రహాన్ని సింహాసనం పై పెట్టి, విగ్రహానికి స్నానం చేయిస్తున్నాడు గంగ, యమునా, గోదావరి, నర్మదా, కావేరి నది యొక్క నీళ్ళతో. తరువాత విగ్రహాన్ని చాలా అందంగా అలంకరణ చేస్తున్నాడు, తరువాత పూలతో, పూలమాలతో పూజ చేస్తున్నాడు.

తరువాత అతను చాలా మంచిగా వంట వండుతున్నాడు, మరియు అతను పరమాన్నము వండుతున్నాడు, తియ్యని అన్నం. కావున అతను దాన్ని చాలా వేడిగా ఉందేమో అని పరీక్షించాలి అనుకున్నాడు. ఎందుకంటే పరమాన్నము చల్లగా తీసుకోవాలి, వేడిగా తీసుకోకూడదు. కావున అతను తన వేలు పరమాన్నముపై పెట్టినాడు, అతని వేలు కాలింది.

అప్పుడు అతని ధ్యానం భగ్నం అయ్యింది, ఎందుకంటే అక్కడ ఏమీ లేదు. కేవలం అతని మనస్సులోనే అతను అంతా చేస్తున్నాడు. కావున... కానీ అతని వేలు కాలడం చూసి, అతను ఆశ్చర్యం చెందాడు.

ఈ విధంగా, నారాయణుడు వైకుంఠంలో మందహాసము చేస్తున్నాడు. లక్ష్మీదేవి అడిగింది, ఎందుకు మందహాసము చేస్తున్నారు? అని!

నా ఒక భక్తుడు ఈ విధంగా పూజిస్తున్నాడు. కావున అతన్ని వెంటనే వైకుంఠానికి తీసుకురమ్మని నా మనుషులను పంపించాను."

కావున భక్తి-యోగ చాలా మంచిది. స్వామి విగ్రహానికి బ్రహ్మాండమైన పూజ చేయడానికి మీకు ఎటువంటి మార్గము లేకపోయినా, మీ మనస్సులో చేయవచ్చు. అది కూడా సాధ్యం.

అన్నదానం మహాదానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అన్నదానం మహాదానమని బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం అధ్యక్షులు జ్యోష్యుల కామేశ్వర శర్మ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్తీక మాసంలో నిత్య అన్నదానం కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. పాత డెయిరీ ఫారం ఆదర్శనగర్ శిరిడి సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పవిత్ర కార్తీక మాసం నేపథ్యంలో సంఘం ఆధ్వర్యంలో నెలరోజులపాటు వివిధ ఆలయాల వద్ద నిత్య అన్నదానం చేపడుతున్నట్లు వెల్లడించారు. సభ్యుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు.

సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు బండి గోవర్ధన్ రావు మాట్లాడుతూ సంఘం చేపట్టిన అన్నదాన కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. బాలభాను అర్చక పురోహిత సంఘం మరింత అభివృద్ధి సాధించడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు పంతుల వెంకటరమణ, కార్యదర్శి మావుడూరు కిషోర్ కుమార్ శర్మ కోశాధికారి పులఖండం సుబ్రహ్మణ్య శర్మ , ఉపాధ్యక్షులు మురపాక కృష్ణమూర్తి, ఉప కార్యదర్శి బంకుపల్లి వెంకట శ్రీనివాసరావు , సిటీ ఇంచార్జ్ మావుడూరు సంపత్ కుమార్ కమిటీ సభ్యులు దార్లపూడి దినమణి శర్మ, రేజేటి చంద్రశేఖర్, నేతేటి చక్రధర శర్మ, మావుడూరు లక్ష్మణ శర్మ, పంతుల సంతోష్ కుమార్ శర్మ, సంతోష్ లతో పాటు షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

THE MAHARAJA CO-OP.URBAN BANK LTD.,
Regd. No. AMC/VSP/DCO/2004/758 - RBI Licence No.: UBD HYD AP 24P

ELECTION NOTIFICATION

1)	Name of the Bank	**The Maharaja Co-op. Urban Bank Ltd.,** Regd. No. AMC/VSP/DCO/2004/758, D.No.47-9-16, 3rd Lane, Dwarakanagar, Visakhapatnam - 530 016.
2)	No.of Members to be Elected for the Managing Committee	02 (Two only)
3)	The area or Constituency as specified in the Bye-laws from which the members are to be elected	The Entire Revenue Districts of Srikakulam, Vizianagaram, Visakhapatnam, East Godavari, West Godavari and Krishna. And there are no constituencies.
4)	Term of the Board of Directors	5 years from 25-01-2024.
5)	The qualifications, if any specified in the Bye-laws for eligibility for membership on the Board	As laid down in APMACS Act, 1995 under section 19,21,30 and also registered bye-laws No's.19,20,30 & 31 of the bank.
6)	Date, Place and Time between which nomination forms are available	The Nomination forms are available with the General Manager of the Bank from the date of the notification till the date of receipt of Nomination papers during working hours of the bank on written requisition from the contesting candidate.
7)	Date, Place, and Time between which nominations will be received	08-12-2023 from 10:00 AM to 5:00 PM in the premises of the Bank.
8)	Date, Time and place at which nomination papers will be scrutinized	09-12-2023 from 10:00 AM onwards in the premises of the Bank.
9)	Date, Place and Time at which list of valid nominations published	09-12-2023 after completion of scrutiny of Nomination Paper on the Notice Board of the Bank.
10)	Date, Time and Place at which withdrawal of Nominations received	10-12-2023 from 10:00 AM to 5:00 PM in the premises of the Bank.
11)	Date, Time and Place at which the final list of valid nominations will be published	10-12-2023 after 5:00 PM in the Notice Board of the Bank.
12)	The date, time and place for poll	21-12-2023 from 9:00 A.M. to 5:00 P.M. in the Premises of the Bank, 47-9-16, 3rd Lane, Dwarakanagar, Visakhapatnam–16.
13)	The date and place for declarations of results of poll	1. If there is no contest on 10-12-2023 itself after withdrawal of nominations in the premises of the Bank. 2. If there is contest the results will be held on 21-12-2023 at 6:00 P.M.

Station : Visakhapatnam
Date : 21-10-2023.

Sd/-
LODAGALA KRISHNA
Advocate & Election Officer
The Maharaja Co-Op.Urban Bank Ltd.,
Visakhapatnam

Note:
1. Nomination fees to be paid by each candidate ₹750/- at the time of filing the nominations.
2. Candidates contesting in the elections should not possess the disqualifications as mentioned in the A.P.Mutually Aided Co-operative Societies Act, 1995 and also Bye-laws of the Bank.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) టెండరు ప్రకటన నెం.
WAT-TRS-OT-14-2023-24
పని పేరు మరియు ప్రదేశం: ELS/విశాఖపట్నం (VSKP) ఆవరణము వద్ద 3 ఫేజ్ లోకో మోటివ్‌లు యొక్క అండర్ స్లంగ్ కంప్రెషర్ మౌంటింగ్ లెగ్స్ నందు RDSO మోడిఫికేషన్ షీటు నెం. RDSO/2022/EL/MS/0484, REVO తేదీ. 24.01.2022 ప్రకారం మోడిఫికేషన్ చేయుట.
టెండరు విలువ: ₹ 41,82,346/-. బయానా: ₹ 83,700/-
(2) టెండరు ప్రకటన నెం.
WAT-TRS-OT-15-2023-24
పని పేరు మరియు ప్రదేశం: ELS/విశాఖపట్నం (VSKP) వద్ద ఎలక్ట్రిక్ లోకో మోటివ్స్ కొరకు సేండర్స్ (LH&RH) యొక్క రిపేరు చేయుట మరియు రీకండీషనింగ్ చేయుట.
టెండరు విలువ: ₹ 8,88,136.90. బయానా: ₹ 17,800/-
పని పూర్తి చేయు కాలం: రెండు టెండర్లు కొరకు 12 (పన్నెండు) నెలలు. టెండరు ముగింపు తేదీ & సమయం: రెండు టెండర్లు కొరకు 01.12.2023న 1500 గంటలు.
పూర్తి వివరాలు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్సైట్ http://www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRS), విశాఖపట్నం
PR-766/O/23-24

అండర్ 17లో యలమంచిలి క్రీడాకారుడికి బంగారు పతకం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ టైక్వాండో పోటీల్లో పట్టణానికి చెందిన క్రీడాకారుడు నగిరెడ్డి మోహిత్ బంగారు పతకం సాధించాడు. ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు కడప జిల్లా రైల్వే కోడూరులో జరిగిన అండర్ 17 స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్య స్పోర్ట్స్ అకాడమీకి చెందిన నగిరెడ్డి మోహిత్ బంగారు పతకం సాధించినట్టు టైక్వాండో కోచ్ సత్యనారాయణ మంగళవారం తెలిపారు. అండర్ 48 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించిన మోహిత్ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నగిరెడ్డి మోహిత్ ను యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అరెపు గుప్తా రాష్ట్ర, టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. అచ్యుత రెడ్డి , ఉపాధ్యక్షులు అచ్చం నాయుడు తదితరులు అభినందించారు.

ఆర్ కె బీచ్‌లో ఘనంగా పండిట్ నెహ్రూ జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మన భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి కార్యక్రమం జిల్లా అధ్యక్షులు గొంపా.గోవిందరాజు ఆధ్వర్యంలో ఆర్ .కె. బీచ్ రోడ్ వద్ద నున్న నెహ్రూ విగ్రాహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు. దేశానికి ఆర్థిక, భౌగోళిక ,శాస్త్రీయ, వ్యవసాయ, రంగంలో కీలకమైన ప్రణాళికలు ద్వారా దేశాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధికి నాంది గా చిరస్మరణీయంగా దేశ ప్రజల గుండెల్లో నిలిచారు, అని గోవింద రాజు కొనియాడారు.కార్యక్రమంలో భాగంగా, జిల్లా ఉపాధ్యక్షుడు కాకినాడ. చిన్న బాబు,ఎస్ .సి సెల్ సీనియర్ నాయకుడు సోదదాసి. సుధాకర్,కస్తూరి .వెంకట్రావు, మైనారిటీ సిటీ చైర్మన్ భాష, లాయర్ శ్రీనివాస్, దేవా, యూత్ కాంగ్రెస్ రామకృష్ణ, అప్పారావు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనీల్ నీరుకొండ హాస్పిటల్‌లో బాలల దినోత్సవ వేడుకలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ పండిత్ జవహర్ లాల్ పుట్టినరోజు పురస్కరించుకొని, జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా అనీల్ నీరుకొండ హాస్పిటల్ నందు డా. ప్రతిమా దేవి నేతృత్వంలోని పిల్లల వైద్య విభాగం వారు బాలల దినోత్సవ వేడుక నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ డీన్ డా.పి.వి.సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. క్రిష్ణమూర్తి, మరియు ఇతర వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రముఖులు మాట్లాడుతూ బాలల దినోత్సవం ప్రాముఖ్యత గురించి, బాలల హక్కులు, వాటి పరిరక్షణ, మరియు బాలల ఆరోగ్య సంబంధిత అవసరాలు ఇంకా ఆసుపత్రి నందు పిల్లలకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాల గురించి అవగాహన కల్పించారు.పిల్లలకు మిఠాయిలు పంచడంతో కార్యక్రమాన్ని ముగించారు.

అవినీతిని అరికట్టాం..విశ్వసనీయతను పెంచాం-ఎమ్మెల్యే

మున్సిపాలిటిలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని నియోజకవర్గ ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు. సంక్షేమ పాలన కోసం ఆయనను మళ్లీ సిఎంగా గెలిపించుకోవాలని కోరారు.కాకివాని వీధి సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్లో జగనే ఎందుకు కావాలి? అనే కార్యక్రమాన్ని పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. సభకు బొద్దపు ఎర్రయ్యదొర అధ్యక్షత వహించారు.కాకివాని వీధి సచివాలయ కార్యదర్శి ఈ నాలుగున్నరేళ్లలో సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల ద్వారా అందిన నగదు వివరాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు అవసరమైన సంక్షేమ పథకాలను అడగకుండానే ఇస్తున్న జగన్‌ను మళ్లీ గెలిపించాలని కోరారు. చేతి వృత్తుల వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థికంగా చేయూత నందిస్తూ బలోపేతం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు ఏది అవసరమో దానిని ముందుగానే గుర్తించి అమలు చేస్తున్న జగన్ పట్ల ప్రజలు విశ్వాసం కలిగి ఉండాలన్నారు. ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే విధంగా చేశారని అన్నారు.నియోజకవర్గ పరిధిలో ఎన్నో పెద్ద పెద్ద కంపెనీలు వచ్చాయని వాటి ద్వారా వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. జనవరి 1వ తేదీ నుంచి తాను 15 సచివాలయాల పరిధిలో వాలంటీర్లతో పాటుగా రూ.3000 పెరిగిన పెన్షన్లను పంపిణీ చేస్తానన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అనర్హులకు తప్ప అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాయని,అమ్మఒడి పథకం ద్వారా ప్రతీ మహిళకు ఆర్థికంగా లబ్ది చేకూరిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వైసీపీ పతకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ఎస్.కొండలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు అరేపు గుప్తా,బెజవాడ నాగేశ్వరరావు,మెప్మా సి ఎమ్ ఎమ్ పద్మావతి,ఆర్పీ లు సచివాలయ కన్వీనర్ కర్రి శివ,కౌన్సిలర్ ఎస్.మణిణీశ్వరారావు, ఆర్. సంతోష్, టి.శ్రీను,డి. అచ్యుతరావు,కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి,షేక్ బీబీ, వైసిపి నాయకులు పిల్లా త్రినాథ్(డాక్టర్), సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో గల తుమ్మపాల జిల్లా పరిషత్ పాఠశాల లో భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలో బాల బాలికలకు ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ సొంత నిధులతో పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి భావి పౌరులని చిన్నప్పటినుండి క్రమశిక్షణమంచి అలవాట్లను నేర్చుకుంటేనే పెద్దయ్యాక గొప్ప లక్ష్యాలను సాధించగలరని, విద్యతోపాటు వినయం కూడా నేర్చుకోవాలని గురువుల చెప్పే మాటలను శ్రద్ధగా విని వాళ్ళు చెప్పే చదువుతోపాటు మంచి బుద్ధులను కూడా నేర్చుకొవాలని చెప్పారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో చిన్నారులకు నాడు నేడు, జగనన్న గోరుముద్ద, లాంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు , అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు , వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్ , వైఎస్ఆర్సిపి నాయకులు జాజుల రమేష్ , వైస్ ఎంపీపీ విల్లూరి చంద్రశేఖర్ కుమారి,ఎంపీటీసీలు పంచదార్ల కన్నరావు, పన్నీర్ వెంకటలక్ష్మి, వద్దాది భారతీఅశోక్, దంతులూరి కళ్యాణ్ చక్రవర్తి, పడాల గణపతి వైస్ సర్పంచ్ చదరం చిన్న, స్కూల్ కమిటీ చైర్మన్ గొంతిన శ్రీను,దాడి కుమార్, వార్డు మెంబర్లు వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డిసెంబరు 15 నుంచి ఆడుదాం ఆంధ్రా

విజయనగరం, (విశాఖ సమాచారమ్): మరో నెలరోజుల్లో భారీ క్రీడా సంబరం ప్రారంభం కానుంది. సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు స్థాయిల్లో జరిగే ఈ పోటీల్లో వందలాది మంది క్రీడాకారులు పాల్గొనేందుకు రంగం సిద్ధమయ్యింది. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఉద్దేశించిన ఈ పోటీల్లో విజేతలకు స్పోర్ట్స్ కిట్లు, మెమెంటోలు, నగదు బహుమతులు ఇవ్వనున్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటెన్, ఖోఖో, కబడ్డీ క్రీడాంశాల్లో డిసెంబరు 15 నుంచి పోటీలు ప్రారంభం కానున్నాయి.

ఈ నెల 20 నుంచి ఆడుదాం ఆంధ్రా రిజిస్ట్రేషన్లు

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 20 నుంచి సచివాలయాల్లో ఉచితంగా తమ పేర్లను రిజిష్టర్ చేసుకోవాలని సెట్విజ్ సిఇఓ రాంగోపాల్ తెలిపారు. స్థానిక క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆడుదాం ఆంధ్రా వివరాలను వెల్లడించారు. డిసెంబరు 15 నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటెన్, ఖోఖో, కబడ్డీ క్రీడాంశాల్లో ఈ పోటీలు జరుగతాయన్నారు. డిసెంబరు 15 నుంచి 20 వరకు సచివాలయ స్థాయిలో, 21 నుంచి జనవరి 4 వరకు మండల స్థాయిలో, జనవరి 5 నుంచి10 వరకు నియోజకవర్గ స్థాయిలో, జనవరి 11 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో, జనవరి 22 నుంచి25 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని వివరించారు. పోటీల విజేతలకు గణతంత్ర దినోత్సవం జనవరి 26న బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉండి 15 ఏళ్లు పైబడిన ఎవరైనా ఈ పోటీల్లో పాల్గొనవచ్చునని సూచించారు. ఈ నెల 20 నుంచి డిసెంబరు 10 వరకు తమ సచివాలయంలోనే పేర్లు ఉచితంగా రిజిష్టర్ చేసుకోవాలని చెప్పారు. ప్రతి సచివాలయం పరిధిలో క్రీడా మైదానాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని, క్రీడా సామగ్రి అంతా ప్రభుత్వమే సరఫరా చేస్తుందని తెలిపారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి విజేతలకు నగదు బహుమతి కూడా ఉంటుందని చెప్పారు. క్రీడాకారులకు మైదానం వద్దే భోజన సదుపాయాన్ని కల్పిస్తామని, త్రాగునీరు, ప్రథమ చికిత్సా కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జట్ల మధ్య పోటీలు, స్కోర్ బోర్డు ఆన్ లైన్ ద్వారా కూడా ప్రదర్శిస్తామని చెప్పారు. విద్యాశాఖ, పంచాయితీరాజ్, వైద్యారోగ్యశాఖ, గ్రామీణ నీటి సరఫరా తదితర వివిధ ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో ఈ క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని సెట్విజ్ సిఇఓ తెలిపారు. విలేకర్ల సమావేశంలో జిల్లా ఛీఫ్ కోచ్ అచ్యుతరావు, డి.ఐ. పి.ఆర్. ఓ. డి.రమేష్, ఇతర కోచ్‌లు పాల్గొన్నారు.

విద్యకు విజ్ఞానానికి గ్రంథాలయాలు దోహదం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో పెదబోడుగల్లం హైస్కూలులో గ్రంథాలయవారోత్సవాలు హెచ్.ఎమ్. సి.హెచ్. సత్యనారాయణ అధ్యర్యంలో ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఇతర ఉపాధ్యాయుల సహకారం తో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూ్యి వెలిగించి పూలమాలతో నివాళు లు అర్పించారు.ముఖ్య అతిధులు మాట్లాడుతూ నెహ్రూ జీవిత విశేషాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ పాత్ర, దేశప్రధానిగా ఆయన చేసిన సేవలను చిన్నారులకు వివరించారు. నెహ్రూ బాలల పట్ల చూపించే ప్రేమాభిమానాలను వివరించారు. ఉపాధ్యాయుడు ఆచార్యులు మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించే ఈ పోటీలలో పుస్తకప్రదర్శన, చిత్రలేఖనం, కథలపోటీలు , క్విజ్ వంటివి నిర్వహించి ఈనెల 20 న ప్రముఖుల చేతులమీదుగా బహుమతులు అందజేయ నున్నట్లు వారు తెలిపారు. చిన్నారులకు గ్రంధాలయాలపట్ల ఆసక్తి ని పెంపొందించడమే దీనియొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.వల్లుణరావు, ఎ.వి.ఎల్.ఎస్.కుమారి, రమేష్ బాబు చిన్నారావు, శ్రీదేవి పాల్గొని బాలలదినోత్సవం ప్రాముఖ్యత ను వివరించారు. అనంతరం చిన్నారులకు గ్రామ సర్పంచ్ ముస్తీషాబేగం చేతులమీదుగా పెన్సులు,స్వీట్ లు అందజేశారు.మండలం లో వివిధ పాఠశాలలో బాలల దినోత్సవం, భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 10మందిపై నూసెన్సు కేసులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ డా. ఏ. రవి శంకర్, ఐ.పీ.ఎస్ వారి ఆదేశాలతో నగర పోలీసు అధికారులు, సిబ్బంది నవంబర్ 13న ఇసుక, మద్యం, ఎన్‌డిపిఎస్ కేసులు, పేకాట,కోడి పందాలు వంటి గేమింగ్ల, టౌన్ న్యూసెన్స్ కేసులు (T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్ ఒక కేసు నమోదు చేసి 10 మందిని అరెస్టు చేసి 28,330/- రూపాయల నగదు మరియు 52 ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు.నగరంలో పలు ప్రాంతాలలో 10 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 49 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 81 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 3558 కేసులు నమోదు చేశారు. నగరంలోని మహిళలకు, విద్యార్థినులకు మరియు ప్రజలకు దిశ యాప్ పట్ల అవగాహన కల్పిస్తు 32 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు.నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్‌క్రోచ్‌మెంట్ కేసులు నమోదు చేయడం, విజబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బందో బస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నగరం పరిధిలో ఎటువంటి చట్ట వ్యతిరేక/అసాంఘిక కార్య కలాపాలు జరుగుతున్నాయని అనుమానం కలిగినా సీపీ గారి వాట్సాప్ నంబర్ కు 9493336633 లేదా పోలీసు హెల్ప్ లైన్ 112 కు తెలియజేయమని నగర పోలీసుల విజ్ఞప్తి చేశారు.

'బీచ్ కారిడార్' స్వరూపం కొలిక్కి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించ తలపెట్టిన అంతర్జాతీయ విమానాశ్రయం వరకు ఉద్దేశించి 'బీచ్ కారిడార్' స్వరూపం కొలిక్కి వస్తోంది. అయితే..ఇది అధికార వైకాపా నేతలకు నచ్చినట్లు మెలికలు తిరుగుతోందనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటి వరకూ ఉన్న సమాచారం మేరకు విశాఖ-భోగాపురం కారిడార్ మొత్తం ఒకే స్వరూపంలో లేదు. ఒక చోట బక్కచిక్కిపోతే మరో చోట దానికి రెండింతలుగా ఉంది. వైకాపా పెద్దల ఆస్తుల వద్ద తక్కువ విస్తీర్ణంలో....మిగిలిన చోట భారీ విస్తీర్ణంలో నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రస్తుతం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు వేగమందుకునే దశలో ఉన్నాయి. దానికి సమీపంలో ఏర్పాటికి ప్రతిపాదనలున్నాయి. మరో వైపు విశాఖ నుంచి బీచ్‌కారిడార్ పనులూ ప్రారంభించాల్సి ఉంది. పోర్టు కంటైనర్ టెర్మినల్ నుంచి భోగాపురం మండలం కంచేరు వరకూ ఈ కారిడార్ ఉంటుంది. ఇప్పటికే అలైన్‌మెంట్ పూర్తవగా...ప్రజలు మాత్రం ఆగ్రహంతో ఉన్నారు. నిర్మాణం ప్రారంభిస్తే నగరంలోని పలు చోట్ల భారీ సంఖ్యలో భవనాలను తొలగించాల్సి వస్తుంది.

ఉన్న ఇల్లు కూడా మిగలదు: బీచ్ కారిడార్‌ను నాలుగు విధాలుగా నిర్మించేలా ఏపీఆర్‌డీఏ బృహత్తర ప్రణాళికలో పేర్కొంది. నగర పరిధిలో 40-45 మీటర్లు, భీమిలి పద్ధ 60, ఆ తరువాత 70 మీటర్లు చొప్పున విస్తరించనున్నారు. జీవీఎంసీ పరిధిలో అధిక సంఖ్యలో భవన నిర్మాణాలకు నష్టం కలగనుంది. ఒక వైపు సముద్రం ఉండడంతో మరో వైపున్న వాటిని అవసరమైనంత తొలగించాల్సి వస్తుంది. - కంటైనర్ టెర్మినల్ నుంచి కైలాసగిరి వరకు 7.70 కి.మీ. మేర 40 మీటర్లకు విస్తరిస్తారు. ఈ మార్గంలో ప్రస్తుతం 24 నుంచి 30 మీటర్ల రోడ్డు ఉంది. దీన్ని మరో పది మీటర్లు పెంచితే వేల నిర్మాణాలను కూల్చాల్సి వస్తుంది. దీంతో చాలా కుటుంబాలకు ఇల్లే లేకుండా పోతుంది. దీంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. కైలాసగిరి నుంచి జోడుగుళ్లపాలెం కూడలికి 0.8 కి.మీ మేర 45 మీటర్ల రోడ్డును ప్రతిపాదించారు. ప్రస్తుతం 18 నుంచి 24 మీటర్ల రోడ్డు ఉంది. ఇక్కడ రోడ్డు పక్కనున్న నివాసాలపై తీవ్ర ప్రభావం పడనుంది. జోడుగుళ్లపాలెం కూడలి-భీమిలి మధ్య 18.75 కి.మీ. మేర 60 మీటర్ల వెడల్పుతో విస్తరిస్తారు. ప్రస్తుతం 24- 30 మీటర్ల రోడ్డు ఉంది. ఈ మధ్యలో అనేక చోట్ల హోటళ్లు, రిసార్టులు ఉన్నాయి. నేరెళ్లవలస నుంచి భోగాపురం వరకు 70 మీటర్ల వెడల్పు తో 20.10 కి.మీ. మేర కొత్తగా నిర్మించాల్సి ఉంది. ఇక్కడ అధిక సంఖ్యలో రైతుల భూములు, ప్రైవేటు స్థలాలు ఉన్నాయి.

ప్రతిపాదిత ప్రాంతం రహదారి(మీటర్లు), కంటైనర్ టెర్మినల్-కైలాసగిరి 40, కైలాసగిరి-జోడుగుళ్లపాలెం 45, జోడుగుళ్లపాలెం-భీమిలి 60, నేరెళ్లవలస- భోగాపురం 70.

కార్తీక మాసం కరపత్రం ఆవిష్కరించిన మంత్రి అమర్‌నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గవరపాలెం కోటవీధిలో 1614 వ సంవత్సరము స్వయంభూ గా వెలసిన శ్రీ భోగలింగేశ్వర స్వామి ఆలయం కార్తీక మాస కరపత్రం రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్ నాథ్ మిందిలో ఆయన స్వగృహం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ శ్రీ సర్వకామధాంభ అమ్మవారి శరన్నవ రాత్రులు చక్కగా నిర్వహించారని కమిటీని కొనియాడారు, అదే మాదిరిగా కార్తీక మాస నెలరోజులు స్వామి వారికి మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని భక్తుల నుంచి కూడా మంచి పేరు సంపాదించాలని కమిటీకి ఆదేశించారు, ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వర రావు, ధర్మకర్తలు కొణతాల కృష్ణం రాజు, కండెపుల రాము, వాసుపల్లి తాతయ్యలు, కొణతాల త్రినాధరావు, మెలిపాక ఈశ్వర రావు లు పాల్గొన్నారు.

ఆడారి ఆనంద్ కుమార్‌ని కలిసిన గురునాథ్ యాదవ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మరల ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటూ శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన గురునాథ్ గారు చేపట్టిన పాదయాత్ర మంగళవారం ఉదయం ఎన్‌ఏడి కొత్త రోడ్ చేరుకుంది. ఈ మేరకు గురునాథ్ యాదవ్ కు వైఎస్సార్సీపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారు ఎన్‌ఏడి కొత్త రోడ్డులో శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాదయాత్ర లక్ష్యాన్ని గురునాథ్ యాదవ్ గారు శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారికి వివరించారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మరల ముఖ్యమంత్రి అవ్వాలనే లక్ష్యంతో ఈ పాదయాత్ర శ్రీకాకుళం నుంచి తిరుమల తిరుపతి వరకు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరికి మరల ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అని తెలియజేస్తూ ఈ పాదయాత్ర కొనసాగించడం జరుగుతుందని అన్నారు. అయితే పాదయాత్రలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఎటువంటి సహాయం కావాలన్నా తనను కానీ తన కార్యాలయ సిబ్బందిని గాని సంప్రదించాలని ఈ సందర్భంగా శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారు గురునాథ్ గారికి సూచించారు. ఆయనతోపాటు ఈ పాదయాత్రలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఆన్లైన్లో తెలియని లింక్స్ పై క్లిక్ చేయకండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పార్ట్ టైం జాబ్ అని చెప్పి, టెలిగ్రామ్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ లో మెసేజెస్ పంపిస్తారు. అందుకుగాను యూట్యూబ్లో వీడియోస్ లైక్ చేయమని గాని, మూవీ రేటింగ్ ఇవ్వమని గాని, హోటల్స్ రివ్యూ రాయమనడం కానీ చెప్తారు. నమ్మించేందుకు ప్రతి టాస్క్ కి చిన్న మొత్తం లో డబ్బులు మన బ్యాంక్ అకౌంటు కి పంపిస్తారు. తర్వాత నుంచి పెయిడ్ టాస్క్ అని చెప్పి మనచేత అమౌంట్ కట్టించుకొని వర్చువల్ అకౌంట్లో డబ్బులు చూపిస్తూ మన నుంచి లక్షల లక్షలు రూపాయలు దోచుకుంటున్నారు..,ఇటువంటి ఆన్లైన్ టాస్క్ గేమ్స్ జోలికి పోవద్దు

ఆన్‌లైన్‌లో లోన్ పేరుతో లోన్స్ ఇస్తామని అందుకు ప్రూఫ్స్ అడిగి, యాప్స్ డౌన్లోడ్ చేయమని చెప్పి, మీ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేస్తారు., యాప్స్ డౌన్లోడ్ చేసిన వెంటనే మన మొబైలు లో వున్న వ్యక్తిగత సమాచారం వారికి చేరి, మీ ఫోటోస్ ని అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి మిమ్మల్ని బెదింపులకు గురి చేస్తారు.. ఇటువంటి లోన్ యాప్స్ జోలికి పోవద్దు. ఒక వేళ మీకు తెలిసిన వాళ్ళు ఈ బ్లాక్ మెయిల్ నేరగాళ్ల జోలికి వెళ్లి ఉంటే భయపడకుండా ధైర్యం గా ఉండమని, సైబర్ క్రైమ్ స్టేషన్ సీ సంప్రదించమని చెప్పంది.

కరెంట్ బిల్ కట్టినా కట్టలేదని చెప్పి మీకు ఫోన్ లేదా మెసేజ్ వస్తుంది, నమ్మొద్దు ఆ మెసేజ్లు లో ఇప్పుడే మీ బిల్లు పే చేయండి లేదంటే కరెంట్ కట్ అవుతుంది అని, బిల్లు పే చేయడానికి లింక్ మీద క్లిక్ చేయండి అని చెప్తారు, క్లిక్ చేసిన వెంటనే మీ ఫోన్ హ్యాకింగ్ గురై అకౌంట్ లో డబ్బులు మొత్తం ఖాళీ అవ్వడం జరుగుతుంది.. జాగ్రత్త వహించండి

ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధర కి వస్తువులు అమ్ముతామని మరియు మనం ఫెట్టిన వస్తువులను ఎక్కువ ధర కి కొంటారని నమ్మిస్తారు. డబ్బులు ట్రాన్స్ఫర్ చేయడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమని చెప్పి మన నుంచి డబ్బులు వేయించుకుంటారు. అటువంటి యాప్స్ చూసి మోసపోకండి

ఆర్మీ ఆఫీసర్ అని చెప్పి, ఫేక్ ఐడి కార్డ్ పంపిస్తూ మీ ఇల్లు రెంటల్ వెబ్సైట్లో చూసామని మాకు రెంట్ కి కావాలని, కానీ ఆర్మీ రూల్స్ ప్రకారం ముందుగా రెండు లేదా మూడు నెలల అడ్వాన్స్ వారికి చెల్లించమని చెప్పి అందుకు ఆర్మీ అకౌంటు నుంచి ఐదు నెలల రెంట్ వస్తుందని చెప్పి నమ్మిస్తారు..,మోసపోవద్దు.

కస్టమర్ కేర్ నెంబర్స్ కోసం గూగుల్ లో వెతకవద్దు., గూగుల్ లో మోసపూరిత ఫోన్ నెంబర్స్ ఉంటున్నాయి సహాయం కోసం ఒరిజినల్ వెబ్సైట్స్ సంప్రదించండి.

ఇప్పుడే మీ బ్యాంక్ కెవైసి అప్డేట్ చేయండి లేదంటే మీ బ్యాంక్ అకౌంట్ స్తంభించిపోతుంది అని మెసేజ్ వస్తుంది., నిజం అనుకొని ఆ మెసేజ్ లు ఉన్న లింక్ క్లిక్ చేసిన వెంటనే మన బ్యాంక్ అకౌంట్ నేరగాళ్ళ చేతికి చిక్కుతుంది ఇటువంటి మెసేజెస్‌ని కాల్స్‌ని నమ్మకండి..,ఇటువంటి సందేహాలపై నేరుగా బ్రాంచ్ మేనేజర్‌ని సంప్రదించండి.

Meshoo, Flipkart, అమెజాన్ వంటి షాపింగ్ వెబ్సైట్ పేరుమీద మీకు లక్కీ డ్రా లో కారు గిఫ్ట్ వచ్చింది అని చెప్పి అందుకుగాను వివిధ టాక్స్ ల రూపంలో మీ దగ్గర నుంచి డబ్బులు అడిగి ఇదంతా refund అని చెప్పి మోసం చేస్తారు., అటువంటి ఫేక్ లక్కీ డ్రా ల ని నమ్మవద్దు.

ముంబై పోలీస్ అని చెప్పి మీకు కొరియర్ వచ్చింది. అందులో నిషేధిత మాదకద్రవ్యాలు ఉన్నాయి మీ పైన కేసు ఫైల్ అవుతుంది అని భయపెట్టించి కేసు ఫైల్ కాకుండా ఉండేందుకు డబ్బులు కట్టమని చెప్తారు.,అటువంటి బెదిరింపులకు భయపడొద్దు.

ముఖ్యంగా ఆన్లైన్ లో తెలియని లింక్స్ పై క్లిక్ చేయకండి అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించండి తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికిరాదు జాగ్రత్త వహించండి సైబర్ నేరానికి గురికాకండి..,

మీరు ఎటువంటి సైబర్ నేరానికి గురైన 1930 నెంబర్ కి కాల్ చేసి వెంటనే ఫిర్యాదు చేయండి ఇలా చేయడం ద్వారా మీ పోయిన అమౌంట్ వెనక్కి వచ్చే అవకాశం ఉంది.

ఇటువంటి మరిన్ని వివరాలకు మా సైబర్ క్రైమ్ యూట్యూబ్ ఛానల్ https://youtube.com/@cyber-crimevisakhapatnamcity?si=ghXtN2LFISBDPlzr

'చాలు, వెళ్లడానికి సమయం ఉంది'

రిషి సునక్‌కి మొదటి అవిశ్వాస లేఖ

లండన్: యూకే ప్రధానమంత్రి రిషి సునాక్‌కు మరో సవాల్ ఎదురైంది. సొంత పార్టీ ఎంపీయే ఆయనకు వ్యతిరేకంగా 'అవిశ్వాస' లేఖను సమర్పించారు. సువెల్లా బ్రేవర్మన్‌ను మంత్రి పదవి నుంచి తప్పిస్తూ.. కేబినెట్‌లో మార్పులు చేసిన గంటల వ్యవధిలోనే ఆయనపై 'అవిశ్వాస' గళం వినిపించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

రిషి సునాక్‌కు వ్యతిరేకంగా టోరీ ఎంపీ ఆండ్రియా జెన్‌కిన్స్ అవిశ్వాస లేఖను ప్రయోగించారు. హౌస్ ఆఫ్ కామన్స్ వ్యవహారాలను చూసే 1922 కమిటీ ఛైర్మన్ గ్రాహమ్ బ్రాడీకి ఆమె ఈ లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని ఆండ్రియా ఎక్స్ వేదికగా వెల్లడిస్తూ.. అవిశ్వాస లేఖను పోస్ట్ చేశారు. "జరిగింది చాలు. నా అవిశ్వాస లేఖను సమర్పించా. రిషి సునాక్‌ను పదవి నుంచి దింపి.. ఆయన స్థానంలో నిజమైన కన్జర్వేటివ్ పార్టీ నేతను ఎన్నుకునే సమయం వచ్చింది" అని ఆమె తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్‌కు నమ్మిన వ్యక్తిగా పేరున్న ఆండ్రియా.. కేబినెట్ నుంచి సువెల్లా బ్రేవర్మన్‌ను తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే ఆమె ఈ 'అవిశ్వాస' లేఖను సమర్పించారు. రిషి సునాక్ తన కేబినెట్‌లో నిజాలు మాట్లాడే ఏకైక వ్యక్తి సువెల్లాపై వేటు వేశారని, దాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. రిషి సునాక్ దిగిపోవాల్సిన సమయం ఆసన్నమైందని, ఆయనకు వ్యతిరేకంగా అవిశ్వాస లేఖలు సమర్పించాలని టోరీ ఎంపీలను ఆమె అభ్యర్థించారు.

బ్రిటన్ హోం మంత్రి సువెల్లాకు ఉద్వాసన.. విదేశాంగ మంత్రిగా డేవిడ్ కామెరూన్

రిషి.. అవిశ్వాస పరీక్ష ఎదుర్కోవల్సిందేనా?

కాగా.. రిషి సునాక్ ప్రధాని పదవి చేపట్టిన తర్వాత ఆయనపై అవిశ్వాస లేఖ రావడం ఇదే తొలిసారి. అయితే, దీనిపై ఇప్పుడే ఆయన అవిశ్వాస పరీక్షను ఎదుర్కోవాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. పార్టీకి చెందిన మొత్తం ఎంపీల్లో 15శాతం మంది తాము కొత్త నాయకుడిని కోరుకుంటున్నామంటూ లేఖలు పంపితే అప్పుడు కన్జర్వేటివ్ పార్టీలో రిషి నాయకత్వంపై విశ్వాస పరీక్ష ఓటింగ్ నిర్వహిస్తారు.

గత కొంతకాలంగా వివాదాల్లో చిక్కుకున్న సువెల్లా బ్రేవర్మన్‌ను మంత్రి పదవి నుంచి తొలగిస్తున్నట్లు రిషి సునాక్ ప్రభుత్వం ప్రకటించింది. ఆ పదవిని విదేశాంగ మంత్రి జేమ్స్ క్లెవర్లీకి కట్టబెట్టింది. ఇక, మాజీ ప్రధాని డేవిడ్ కామెరూన్‌కు కేబినెట్‌లో చోటు కల్పించింది. ఆయనకు విదేశాంగ, కామన్వెల్త్, అభివృద్ధి వ్యవహారాల శాఖ' బాధ్యతలు అప్పగించింది.

బోరిస్ జాన్సన్‌ను బలపంతంగా బయటకు పంపడం "క్రమించలేనిది", కానీ "అతని క్యాబినెట్ నుండి కుదిపైపున ఉన్నవారిని ప్రక్షాళన చేసి, అపై మా వీధుల భయంకరమైన స్థితి గురించి నిజం మాట్లాడే బంతులతో కేబినెట్‌లో ఉన్న ఏకైక వ్యక్తి నయిల్లాను తొలగించడం. -టైర్ పోలీసింగ్ వ్యవస్థ యూడు సమాజాన్ని వారి ప్రాణాలకు మరియు భద్రతకు భయపడేలా చేస్తుంది", "నిజమైన సంప్రదాయవాదం కోసం నిలబడటానికి మరియు పొడటానికి" రిషి సునక్‌పై తన అవిశ్వాస లేఖను సమర్పించినట్లు ఆమె చెప్పారు.

రిషి సునక్‌పై అవిశ్వాస లేఖ రావడానికి కారణమేమిటి?

రిషి సునక్ యుకె మాజీ పిఎం డేవిడ్ కామెరూన్‌ను విదేశాంగ మంత్రిగా తిరిగి తీసుకువచ్చారు, పోలీసులపై ఆమె చేసిన విమర్శల తర్వాత సుయెల్లా బ్రేవర్‌మాన్‌ను తొలగించడం ద్వారా సేరేసించబడిన పునర్వ్యవస్థీకరణ.

ప్రతిపక్ష శాసనసభ్యులు మరియు పాలక కన్జర్వేటివ్‌ల సభ్యుల నుండి సుయెల్లా బ్రేవర్‌మాన్‌పై పెరుగుతున్న విమర్శల తర్వాత మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఎప్పటికీ వివాదాస్పదమైన భారతీయ సంతతికి చెందిన సుయెల్లా బ్రేవర్‌మాన్ గత వారం యుకె ప్రీమియర్‌ను ధిక్కరించారు, నిరసనల వద్ద పోలీసులు "ద్వంద్వ ప్రమాణాలు" కలిగి ఉన్నారని ఆరోపిస్తూ, వారు మితవాద ప్రదర్శనకారులపై కఠినంగా ఉన్నారని, కానీ పాలస్తీనియన్ అనుకూల కవాతులపై తేలికగా ఉంటారని సూచించారు.

పునర్వ్యవస్థీకరణ యుకె పర్యావరణ కార్యదర్శి థెరిస్ కాఫీ పదవీ విరమణ చేసింది, మాజీ ఆరోగ్య కార్యదర్శి స్టీవ్ బార్క్లే, అమె స్థానంలో ఉన్నందున "వెనక్కి అడుగు" వేయడానికి ఇది సమయం అని ఆమె లేఖలో పేర్కొంది. ఆరోగ్య శాఖలో స్టీవ్ బార్క్లే యొక్క పాత పాత్రలో విక్టోరియా అట్కిన్స్ అడుగుపెట్టింది. పార్టీ ఛైర్మన్‌గా గ్రెగ్ హ్యాండ్స్ స్థానంలో రిచర్డ్ హోల్డెన్ నియమితులయ్యారు.

వైజాగ్ చిల్డ్రెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే పోటీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చిల్డ్రన్స్ డే సందర్భంగా వి సి సి ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ చోట్ల ఆటల పోటీలు జరిగాయి. ఆసరా చారిటబుల్ సొసైటీ మరియు రోటరీ క్లబ్ విశాఖపట్నం సహకారంతో ప్రతి సంవత్సరము వలె ఈ సంవత్సరం కూడా ఈ పోటీలు నిర్వహి%శి%చడం జరిగింది. రన్నింగ్, డ్రాయింగ్, చెస్, కేరమ్స్,క్విజ్, కోకో, కబడ్డీ, త్రో బాల్, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ వంటి పోటీలు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ కి విడివిడి గా నిర్వహించడం జరిగింది.

ఆరోగ్యకరంగా పిల్లలు ఎదగాలంటే ఖచ్చితంగా పిల్లలకు క్రీడలను అలవాటు చేయాలి. ఈ తరం పిల్లలు శారీరక దారుఢ్యము లేమితో బాధపడుతున్నారు. పిల్లలు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు స్పోర్ట్స్ ఉపయోగపడతాయి. ఈ ఆటల ద్వారా సమిష్టి తత్వం పెరగడమే కాకుండా వారిలో నాయకత్వ లక్షణాలు, నిర్వహించే స్కిల్స్, స్వచ్ఛంద సేవా గుణము బాల్యం నుంచే అలవడతాయి. పిల్లలని ఆటలకు దూరంగా ఉంచడమంటే వారిని అందమైన బాల్యం నుంచి దూరంగా ఉంచడమే. భీమిలి, పరదేశి పాలెం నుంచి మొదలై అరిలోవ, మద్దిలపాలెం, ఒన్ టౌన్, మల్కాపురం, కంచరపాలెం, గోపాలపట్నం, పెందుర్తి ,గాజువాక, స్టీల్, కూర్మన్నపాలెం వరకు ఈ క్లబ్స్ ఉన్న అన్ని ప్రాంతాలలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఎల్లాజీ, నీలవేణి, మణి, దీప్తి, సరోజిని, ఎస్.అరుణ, శైలజ, అరుణ కుమారి, గీతాంజలి, లీలావతి, హరిత, సుమ, కృష్ణారావు, ఆలేఖ్య, కుసుమ, యమిని, కృష్ణవేణి, ఉష, హేమ, స్వర్ణలత, దివ్య, అప్పలకొండ, అప్పారావు, మొ,, వారు నిర్వహించారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నెం. eT-East-WAT-42-2023
తేది: 04.11.2023

పని పేరు: సీనియర్ DEN/ఈస్ట్/వాల్తేరు (WAT) వారి పరిధిలో త్రూ టర్నవుట్ రిన్యూవల్ (CMS క్రాసింగ్)-44 సెట్లు, TTR (TSR)-31 సెట్లు, గ్లూడ్ జాయింట్లు-199 నెంబర్లు 7 స్విచ్ ఎక్స్‌ప్యాన్షన్ జాయింట్లు-33 సెట్లు.

సుమారు పని విలువ: ₹1,51,93,922.90.
బయానా: ₹ 2,26,000/-.

పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం:
28.11.2023న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైనా మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-769/O/23-24

చక్రాల కుర్చీ అందజేసిన ఆడారి ఆనంద్ కుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 57వ వార్డు సాకేతపురం కు చెందిన ఎస్. కార్తికేయ(13 సంవత్సరాలు) అనే చిన్నారి అనారోగ్యం తో(స్లీపింగ్ చైల్డ్) కదలలేని స్థితిలో ఉన్న నేపథ్యంలో ఆడారి ఆనంద్ కుమార్ చక్రాల కుర్చీ (వీల్ చైర్) ను మంగళవారం అందజేశారు. ఈ మేరకు మర్రిపాలెం పార్టీ కార్యాలయంలో చిన్నారి తండ్రి ఎస్.వి.ఎస్ రాజా రావుకు ఈ చక్రాల కుర్చీను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారి ఆరోగ్యం కాపాడుకోవాలని ఆడారి ఆనంద్ కుమార్ గారు రాజారావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ శ్రీమతి ముర్రు వాణి నానాజీ గారు , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణం)

సంపూర్ణ కార్తీక మహాపురాణము
రెండవరోజు పారాయణము
తృతీయాధ్యాయము

బ్రహ్మర్షియైన శ్రీ వశిష్ఠ మహర్షి రాజర్షి యైన జనకునికి ఇంకా ఇలా చెప్పసాగాడు 'రాజా! స్నాన దాన జప తపాలలో దేవినిగానీ, ఈ కార్తీకమాసంలో ఏ కొద్దిపాటిగా ఆచరించినప్పటికీ కూడా - అది అక్షయమైన ఫలాన్నిస్తుంది. ఎవరైతే సుఖలలాసులై శరీర కష్టానికి జడిసి కార్తీక వ్రతాన్ని ఆచరించరో - అటువంటి వాళ్లు వంద జన్మలు కుక్కలుగా పుడతారు.

శ్లో॥ పౌర్ణమ్యం కార్తీ కేమాసి స్నానాందీస్తు నాచరన్ ।
కోటిజన్మసు చండాలయోనౌ సంజాయతే నృప ॥
శ్లో॥ క్రమాద్యోనౌ సముత్పన్నో భవతి బ్రహ్మరాక్షసః ।
అత్రై వోదాహరంతీ మ మితిహాసం పురాతనమ్ ॥

భావం: కార్తీక పౌర్ణమినాడు, స్నాన దాన జపోపవాసాలలో ఏ ఒక్కటీ కూడా ఆచరించని వాళ్లు కోటి పర్యాయాలు చండాలపు యోనులలో జన్మించి, తుదకు బ్రహ్మరాక్షసులుగా పరిణమిస్తారు. ఇందుకు ఉదాహరణంగా ఒక గాథను చెబుతాను విను.

తత్వనిష్ఠోపాఖ్యానము:

అతి పూర్వకాలంలో ఆంధ్రదేశంలో తత్వనిష్ఠుడనే బ్రాహ్మణుడు వుండేవాడు. సకల శాస్త్ర పారంగతుడు, అసత్యములను పలుకని వాడూ, అన్ని భూతముల యందునూ దయాళువూ, తీర్ణాటన ప్రియుడూ అయిన ఆ విప్రుడు ఒకానొక తీర్థయాత్రా సందర్భముగా ప్రయాణిస్తూ మార్గమధ్యములో గోదావరీ తీరానగల ఒకానొక ఎత్తయిన మర్రి చెట్టు మీద - కారు నలుపు కాయ చ్ఛాయ గలవాళ్లూ, ఎండిన డొక్కలు కలవాళ్లూ, ఎర్రని నేత్రములు - గడ్డములూ కలవాళ్లూ, గుచ్చబడిన ఇనుపతీ గెలకు మల్లే పైకి నిక్కి వున్న తలవెంట్రుకలతో, వికృత వదనారవిందాలతో, కత్తులూ, కపాలాలూ ధరించి, సర్వజీవ భయంకరులుగా వున్న ముగ్గురు బ్రహ్మరాక్షసులను చూశాడు. ఆ రాక్షసుల వలన భయము చేత ఆ మర్రి చెట్టు నాలుగు వైపులా కూడా పన్నెండు మైళ్ల దూరంలో ఎక్కడా ప్రాణి సంచారమనేదే వుండేది కాదు. అటు వంటి భయంకర స్వరూపులైన ఆ రాక్షసులను అల్లంత దూరము నుంచే చూసిన తత్వనిష్ఠుడు అదిరిపడ్డాడు. దానితో బాటే ఆ రాక్షసులు కూడా తనను చూడటంతో మరింత భయపడినవాడై - శోకాకుల చిత్తముతో శ్రీహరిని స్మరించసాగాడు.

తత్వనిష్ఠుడి శరణాగతి

శ్లో॥ త్రాహి దేవేశ లోకేశ! త్రాహి నారాయ ణావ్యయ
సమస్త భయవిధ్వంసిన్/ త్రాహిమాం శరణాగతం
వ్యాసం పశ్యామి దేవేశ! త్వత్రోహం జగదీశ్వర ॥

అంటే - "దేవతలకూ, లోకాలకూ కూడా యజమానివయిన వాడా! నారాయణా! అవ్యయా!! నన్ను కాపాడు. అన్నిరకాల భయాలనూ అంతము చేసేవాడా! నిన్నే శరణుకోరుతున్న నన్ను రక్షిం చు. ఓ జగదీశ్వరా! నువ్వు తప్ప ఇంకొక దిక్కు ఎరుగని వాడను. నన్ను కాపాడు రక్షించు" అని ఎలుగెత్తి స్మరించుచు రాక్షస భయముతో అక్కడ నుంచి పారిపోసాగాడు. అతనిని పట్టి వధించాలనే తలంపుతో ఆ రాక్షసత్రయము అతని వెనుకనే పరుగెత్తసాగినది. రక్కసులా పారునికి చేరువవుతున్న కొద్దీ, సాత్వికమైన విప్ర తేజస్సు కంటబడటం వలనా - తెరిపి లేకుండా అతనిచే స్మరించబడుతూన్న హరినామము చెవులబడుట వలనా - వెంటనే వారికి జ్ఞానోదయమయింది. అదే తడవుగా ఆ బాపనికి ఎదురుగా చేరుకొని, దండ ప్రణామాలాచరించి, అతనికి తమ వలన కీడు కలుగబోదని నమ్మబలికి, 'ఓ బ్రాహ్మణుడా! నీ దర్శనముతో మా పాపాలు నశించిపోయాయి. అని పునః పునః నమస్కరించారు. వారి నమ్రతకు కుదుట పడిన హృదయముతో - తత్వనిష్ఠుడు 'మీ రెవరు? చేయరాని పనులు వేనిని చేయడం వలన ఇలా అయిపోయారు? మీ మాటలు వింటుంటే బుద్ధిమంతుల్లా వున్నారు. మరి ఈ వికృత రూపాలేమిటి? నాకు వివరముగా చెప్పండి. మీ భయ బాధావళి తొలగే దారి చెబుతాను' అన్నాడు.

ద్రావిడుని కథ:

పారుని పలుకులపై, ఆ రక్కసులలో ఒకడు తన కథనిలా వినిపించసాగాడు. 'విప్రోత్తమా! నేను ద్రావిడుడను. ద్రవిడ దేశమందలి మంధరమనే గ్రామాధికారినైన నేను, కులానికి బ్రాహ్మణుడనే అయినా - గుణానికి కుటిలుడనీ, వంచనామయ వచః చమత్కారుడినీ అయి వుండేవాడిని. నా కుటుంబ శ్రేయస్సుకై, అనేక మంది విప్రుల విత్తాన్ని హరించాను. బంధువలకుగాని, బ్రాహ్మణులకు గాని ఏనాడూ పట్టెడన్నమయినా పెట్టి ఎరుగను. నయవంచనలతో బ్రాహ్మణ ధనాన్ని అపహరించడం చేత నా కుటుంబము నాతో సహా ఏడు తరాల వాళ్లు అధోగతుల పాలయిపోయారు. మరణానంతరము దుస్సహమైన నరకయాతనలు అనుభవించి చివరికిలా బ్రహ్మరాక్షసుడనయ్యాను. కృపాయత్త చిత్తుడవై - నాకు ముక్తినిచ్చే యుక్తిని చెప్పు' అన్నాడు.

ఆంధ్రదేశీయుని గాథ:

రెండవ రాక్షసునిలా విన్నవించుకోసాగేడు - 'ఓ పవిత్రుడా! నేను ఆంధ్రుడను. నిత్యమూ నా తల్లిదండ్రులతో కలహించుచు, వారిని దూషించుచు వుండే వాడిని. నేను నా భార్యాపిల్లలతో మృష్టాన్నాన్ని తింటూ, తల్లిదండ్రులకు మాత్రం చద్ది కూటిని పడవేసే వాడిని. బాంధవ బ్రాహ్మణ కోటి కేనాడూ ఒక పూటయినా భోజనము పెట్టక - విపరీతముగా ధనార్జన చేసి ఆ కావరముతో బ్రతికే వాడిని. ఆ శరీరము కాలం చేశాక నరకానపడి ఘోరాతి ఘోరమైన బాధలనుభవించి చివరికి ఇక్కడిలా పరిణమించాను. ఆ ద్రావిడునికివలెనే - నాకు కూడా ముక్తి కలిగే దారిని బోధించుము' అని అన్నాడు.

పూజారి కథ:

అనంతరం మూడవ రాక్షసుడు ముందరకు వచ్చి ఇలా మొర పెట్టనారంభించాడు. 'ఓ సదాచార సంపన్నుడా! నేను ఆంధ్రదేశపు బ్రాహ్మణుడను. విష్ణ్వాలయంలో పూజారిగా వుండేవాడిని. కాముకుడనూ, అహంభావినీ, కఠినవచస్కుడనీ అయిన నేను - భక్తులు స్వామి వారికి అర్పించే కైంకర్యాలన్నిటినీ - నా వేశ్యలకు అందచేసి, విష్ణు సేవలను సక్రమముగా చేయక గర్వముతో తిరి గేవాడిని. తుదకు గుడి దీపాలలో నూనెను కూడా హరించి, వేశ్యలకు ధారపోసి వారితో సంభోగ సుఖములనుభవించుచు పాపపుణ్య విచక్షణా రహితుడనై ప్రవర్తించేవాడిని. ఆ నా దోషాలకు ప్రతిఫలంగా నరకమును చవి చూసి, అనంతరము ఈ భూమిపై నానావిధ హీన యోనులలోనూ, నానా నీచ జన్మలనూ ఎత్తి కట్టకడకీ బెట్టిదయిన బ్రహ్మరాక్షసునిగా పరిణమించాను. ఓ సదాయుడా!

నన్ను మన్నించి - మరలా జన్మించే అవసరం లేకుండా - మోక్షాన్ని పొందే మార్గాన్ని ప్రవచించవయ్యా' అని ప్రార్థించాడు.

బ్రహ్మరాక్షసులు ఉత్తమ గతి పొందుట:

తమ తమ పూర్వ భవకృత మహాఘరాశికి - ఎంతగానో పశ్చాత్తాప పడుతూన్న ఆ రక్కసులకు అభయమిచ్చి 'భయపడకండి - నాతో కలిసి కార్తీక స్నానానికి రండి. మీ సమస్త దోషాలూ నశించిపోతాయి' అని చెప్పి వారిని తన వెంట బయలు దేర దీశాడా బ్రాహ్మణుడు.

అందరూ కలిసి కావేరీ నదిని చేరారు. అక్కడ తత్వనిష్ఠుడు - బ్రహ్మరాక్షసుల నిమిత్తమై సంకల్పం చేసి తాను స్వయముగా ముందు స్నానం చేసి, పిమ్మట రక్కసుల చేత కూడా స్నానం చేయించాడు. అనంతరము -

శ్లో ॥ అముకానాం బ్రహ్మరాక్షసత్వ నివారణార్థం ।
అస్యాం కావేర్యాం - ప్రాతః స్నాన మహం కరిష్యే

అనే సంకల్పములతో అతడు విధివిధానముగా స్నానం చేసి, తత్ఫలాన్ని బ్రహ్మరాక్షసులకు ధారపోయగా - వారు విగతదోషులూ - దివ్యవేషులూ అయి తక్షణమే వైకుంఠానికి ప్రయాణమయ్యారు.

విదేహరాజా! అజ్ఞానము వలన కాని, మోహ - ప్రలోభావల వలన గాని, ఏ కారణము చేతనైనా గాని - కార్తీక మాస సూర్యోదయ కాలాన కావేరీ నదిలో స్నానమాచరించి, విష్ణువును పూజించిన వాళ్లకు నిస్సందేహముగా పది వేల యజ్ఞాలు చేసిన ఫలము కలుగుతుంది. అందువల్ల - ఏదో ఒక ఉపాయం చేసైనా సరే కార్తీకంలో కావేరీ స్నానమును తప్పకుండా చేయాలి. కావేరీలో సాధ్యము కాకపోతే గోదావరిలోనైనా, మరెక్కడయినా సరే - ప్రాతః స్నానం మాత్రం చేసి తీరాలి. అలా ఎవరైతే కార్తీకదామోదర ప్రీతిగా ప్రాతః స్నానము చేయరో, వాళ్లు పది జన్మలు చండాలపు యోనులలో పుట్టి, అనంతరము ఊరపందులుగా జన్మిస్తారు సుమా! కాబట్టి - ఎటువంటి మీమాంసతోటీ నిమిత్తం లేకుండా స్త్రీలుగాని, పురుషులుగాని కార్తీక మాసం లో తప్పనిసరిగా ప్రాతః స్నానం ఆచరించాలి.

చతుర్థాధ్యాయము: జనకుడు అడుగుతున్నాడు: "హే బ్రహ్మర్షీ! నువ్వింతవరకూ కార్తీక మహాత్మ్యాన్ని అసాధారణ ధోరణిలో చెప్పావు. అయితే ఏ సంకల్పంతో ఈ వ్రతం ఆచరించాలో - ఏఏ దానాలు చేయాలో కూడా తెలియజేయి."

వశిష్ఠ ఉవాచ:

అన్ని పాపాలనూ మన్ను చేసేదీ, పుణ్యాలను అగణ్యాలుగా మార్చేదీ అయిన ఈ కార్తీక వ్రతానికి ఫలానా 'సంకల్పము' అనేది హాస్యాస్పదమయిన విషయము.

ఈ కార్తీక వ్రతం ఆచరించడం వలన నశించనంతటి పాపం అనేది ఇంకా ఈ ప్రపంచంలో పుట్టనే లేదు.

అందువల్ల వ్రత ధర్మాలనూ, తత్ఫలాలనూ చెబుతాను విను.

కార్తీకమాసపు సాయంకాలము శివాలయములో దీపారాధన చేయడం వలన అనంతమైన ఫలము వస్తుంది. శివాలయ గోపురద్వార, శిఖరాలయందుగానీ - శివలింగ సన్నిధినిగానీ దీపారాధన చేయడం వలన అన్ని పాపాలూ అంతరించిపోతాయి. ఎవరయితే కార్తీకములో శివాలయములో ఆవునేతితోగాని, నువ్వుల నూనెతో గాని, ఇప్ప-నారింజనూనెలతో గాని దీప సమర్పణ చేస్తారో -వాళ్లు ధర్మవేత్తలవుతారు. ఆఖరికి ఆముదపు దీపాన్నయినా సమర్పించిన వాళ్లు అత్యంత పుణ్యవంతులవుతారు. కనీసము, కాంక్షతో గాని - నలుగురి నడుమా బడాయి కోసం గానీ దీపాన్నిచ్చే వాళ్లు కూడా శివప్రియులవుతారు. ఇందుకు ఉదాహరణగా ఒక చిన్న కథ చెబుతాను విను.

కార్తీక దీపారాధనా మహిమ

పూర్వము పాంచాల దేశాన్ని పరిపాలించే మహారాజొకడు, కుబేరుని మించిన సంపద కూర్చుకుని వున్నా, కుమారులు లేని కారణంగా క్రుంగిపోయిన వాడై, కురంగపాణికై తపస్సుకు కూర్చున్నాడు. మధ్యకాలంలో అటుగా వచ్చిన పిప్పలుడనే ముని - అతని తపస్సుకు కారణమడిగి తెలుసుకుని, 'ఓ రాజా! ఈ మాత్రపు కోరికకు తపస్సుతో పని లేదు. కార్తీక మాసములో శివప్రీతిగా వ్రతమాచరించి, బ్రాహ్మణులను దీపదాన దక్షిణలతో సంతోష పెట్టు. అలా చేస్తే - నీకు తప్పక పుత్రక సంతానము కలుగుతుందని చెప్పాడు. ఋషి వాక్యమును శిరోధార్యముగా తలచి - ఆ పాంచాలుడు తన పట్టణము చేరి, కార్తీక వ్రతమాచరించి, శివప్రీతికై బ్రాహ్మణులకు దీపదానములను చేశాడు. తత్ఫలముగా మహారాణి నెల తప్పి, యుక్తకాలములో పురుష శిశువును ప్రసవించింది. రాజ దంపతులు ఆ శిశువుకి 'శత్రుజిత్తు' అని పేరు పెట్టారు.

శత్రుజిత్తు చరిత్రము:

ఆ శత్రుజిత్తు దినదిన ప్రవర్ధమానుడై పెరిగి, యువకుడై, వీరుడై వేశ్యాంగనా లోలుడై, అప్పటికీ తృప్తి చెందక, పరస్త్రీరక్తుడై, యుక్తాయుక్త విచక్షణా నాస్తికుడై, శాస్త్ర ధిక్కారియై, వర్ణసంకర కారకుడై హితవు చెప్పవచ్చిన వారిని చంపుతానని బెదరించుచు, స్వేచ్ఛాచారియై ప్రవర్తింపసాగేడు. అటు వంటి సందర్భంలో - సౌందర్యరాశి సింహమధ్యమా, అరటి దొనెల వంటి తొడలు గలదీ, పెద్ద పెద్ద పిరుదులూ, కుచాలూ, కన్నులు కలదీ, చిలుకవలే చక్కని పలుకులు గలదీయైన ఒక బ్రాహ్మణ పత్ని తారసిల్లింది. శత్రుజిత్తు ఆమె పట్ల మోహితుడయ్యాడు. అనుపమాన సౌందర్య, శౌర్య, తేజో విరాజితుడైన ఈ యువరాజు పట్ల ఆ బాపనిది కూడా మోజు పడినది. తత్కారణముగా - ఆమె రోజూ రాత్రి తన భర్త నిద్రపోగానే - సంకేత స్థలంలో రాజకుమారుని కలిసి - సురత క్రీడలలో సుఖించేది. రంకూ-బొంకూ దాగవు గదా! ఏదో విధంగా ఈ సంగతి ఆ బాపని దాని భర్తకు తెలిసిపోయినది. అది మొదలు అతనొక కత్తిని ధరించి - ఈ రంకు జంటను ప్రత్యక్షంగా చూసి, వారి గొంతు ఉత్తరించాలని తిరుగుతు న్నాడు. మహాకాముకురాలయిన జారిణిగాని, ఆ శత్రుజిత్తుగాని ఈ సంగతి ఎరుగరు.

రోజులిలా గడుస్తూ వుండగా ఒకానొక కార్తీక పౌర్ణమి సోమవారం నాడు రాత్రి ఆ కాముకులు తమ సురత క్రీడలకై ఒకానొక శిథిల శివాలయాన్ని సంకేత స్థానముగా ఎంచుకున్నారు. అపరరాత్రి వేళ వాళ్లు అక్కడ కలుసుకున్నారు. గర్భగుడిలో అంతా చీకటిగా వుంది. ఆ బాపనిది తన చీర చెంగు చింపి వత్తిని చేసింది. రాజకుమారుడు ఎక్కడినించో ఆముదమును తెచ్చాడు. ఇద్దరూ కలిసి అక్కడి ఖాళీ ప్రమిదలో ఆ రెంటినీ జోడించి దీపం పెట్టారు. ఆ దీపపు వెలుగులో ఒకరి అందాలొకరు చూసుకుంటూ సంభోగములో లీనమయ్యారు.

ఈ విషయాన్ని ఆ బావన దాని మొగుడెలాగో తెలుసుకున్నాడు. కత్తి పట్టుకుని వచ్చాడు. ముందుగా శత్రుజిత్తునీ, అనంతరం తన భార్యనూ తెగనరికి - తాను కూడ ఆ అదే కత్తితో పొడుచుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ విధంగా వాళ్లు ముగ్గురూ ఆ రాత్రి అక్కడికక్కడే విగతజీవులు కాగానే - పాశహస్తులైన యమదూతలూ - పవిత్రాత్ములైన శివదూతలూ - ఒకేసారి అక్కడకు చేరారు. శివదూతలు రాకుమారుడినీ, రంకులాడినీ తమ విమానంలో కైలాసానికి తీసుకుపోసాగారు. యమదూతలు అమాయకపు బాపడిని తమతో నరకము వైపు లాగుకొని పోసాగారు. అందుకచ్చెరుపడిన పారుడు - "ఓ శివదూతలారా! కాని పని చేసిన వారికికైలాసభోగము - నా వంటి సదాచారుడికి నరక యోగమునా?' అని ప్రశ్నించగా,

అందులకా శివదూతలు - 'వీరెంత పాపాత్ములయినా - ఈ రోజు కార్తీక పూర్ణిమ సోమవారం కాబట్టి, శివాలయములో - అందునా - శిథిలాయములో శివలింగమునకు ఎదురుగా దీపారాధన చేశారు గనక, వారి పాపాలూ, నేరాలూ నశించి పుణ్యాత్ములయ్యారు. ఏ కారణం చేతనైనా సరే కార్తీక మాసములో అందునా పౌర్ణమినాడు, పైగా సోమవారమునాడు దేవాలయములో దీపారాధనము చేయడం వలన అత్యధిక పుణ్యాత్ములైన వీళ్లని పాపకర్ములుగా భావించి చంపిన కారణంగా నువ్వు పుణ్య హీనుడివీ, పాపాత్ముడివీ అయ్యావు.

అందుకే, నీకు నరకము - వీరికి కైలాసము అని చెప్పారు.

బ్రాహ్మణుడికీ, శివపారిషదులకూ జరిగిన ఈ సంభాషణను విన్న శత్రుజిత్తు తాను కలుగ చేసుకుని, 'అయ్యలారా! దోషులము మేమైయుండగా, మాకు కైవల్యమిచ్చి మమ్మల్ని చంపి పుణ్యాత్ములను చేసిన ఆ అమాయకుడిని నరకానికి పంపడం భావ్యము కాదు. కార్తీక మాసము దొడ్డదయితే, అందునా పౌర్ణిమ గొప్పదయితే, సోమవారము మరీ ఘనమియనదయితే, దీపారాధాన మరీ పుణ్యకరమైనదయితే మాతో బాటే కలసి మరణించిన ఆ బాపనికి కూడా కైలాసమీయక తప్ప 'దని వాదించడం జరిగింది. తత్ఫలముగా - శత్రుజిత్తు తానూ, తన ప్రియురాలూ ఆచరించిన వత్తీ, తైలముల పుణ్యము తాముంచుకుని, ఆ దీపమును వెలిగించిన పుణ్యమును బ్రాహ్మణునకు ధారపోయగా, శివదూతలా విప్రుని కూడా యమదూతల నుండి విడిపించి - తమతో కైలాసానికి తీసికొని వెళ్ళారు.

కాబట్టి, ఓ మిథిలా నగరాధీశ్వరా! కార్తీక మాసములో తప్పనిసరిగా - శివాలయములోగాని, విష్ణ్వాలయంలో గాని దీపారాధన చేసి తీరాలి. నెల పొడుగునా చేసిన వాళ్లు జ్ఞానులై, తద్వారా మోక్షాన్ని పొందగలుగుతారు. అందునా, శివాలయములో చేసిన దీపారాధన నిరంతర మోక్ష ప్రదాయినిగా గుర్తించు. నా మాట విని - కార్తీక మాసము నెల పొడుగునా నువ్వు శివాలయములో దీపారాధన చెయ్యి.

ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహత్యమందు చతుర్థాధ్యాయ స్సమాప్తః
-: రెండవరోజు పారాయణము సమాప్తము:

ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో.....!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)

సెల: 8522825622 మోకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

ఈ సూత్రాన్ని అన్ని రాజకీయ పార్టీలు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా

ఉంది. లేదంటే పార్టీ ఉనికికే ప్రమాదం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గుర్తిస్తేనే, రాష్ట్రంలో బి.జె.పి.కి భవిష్యత్తు వుంటుంది. లేదంటే గత 40 సంవత్సరాలుగా పార్టీ ఏ రకంగా నష్టపోయిందో, అలాగే భవిష్యత్‌లో కూడా ఎదుగూ-బొదుగూ లేకుండా ఉంటుంది.

ప్రొద్దున్నే ఉదయించి, సాయంత్రమే అస్తమించిన ప్రజా రాజ్యం

ప్రజాదరణ ఉన్న సినిమా హీరోలు రాజకీయాలలో అడుగుతూనా రాణిస్తారనే ఉద్దేశ్యంతో తెలుగు సినీ పరిశ్రమలో మెగాస్టార్‌గా పేరు పొందిన చిరంజీవి సినిమాల్లోలాగే రాజకీయాలలో కూడా రికార్డులు బ్రద్దలు కొట్టాలనే ఉద్దేశ్యంతో ఎన్.టి.రామారావు పార్టీ పెట్టి 9 నెలల వ్యవధిలో అధికారంలోకి వస్తే అంతకన్నా తక్కువ సమయంలో అ ఘనత సాధించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆగష్టు 26, 2008 సం.లో "ప్రజారాజ్యం" అనే పార్టీని స్థాపించారు.

కానీ! రాష్ట్రంలో అప్పటికే రెండు బలమైన పార్టీలు ఉండటంతో తృతీయ పార్టీ అవసరాన్ని ప్రజలు వెంటనే కోరుకోకపోవడం, అలాగే రాజకీయాలలో సినిమాటలపై ఉన్న భ్రమలు ఎన్.టి.రామారావుతోనే తెలుగు ప్రజలలో తొలగిపోయిన కారణంగా 2009లో జరిగిన ఎన్నికల్లో 18% ఓట్లతో 294 స్థానాలకు 18 స్థానాలకు పరిమితమైంది.

ప్రజాకర్షణ ఉన్నా స్థిరమైన సిద్ధాంతాలు, బలమైన రాజకీయ నేపథ్యం ఉన్న నాయకత్వం లేని కారణంగా అవగాహనా రాహిత్యంతో చిరంజీవి వ్యక్తిగత ఆస్తిని తాకట్టుపెట్టినట్లు ప్రజారాజ్యం పార్టీని పెట్టిన 2 సం.రాలకే ఆగష్టు 2011 సం.లో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసేశారు.

అదే నిబద్ధతగా ఉండి ప్రజారాజ్యం పార్టీని ముందుకు నడిపించి ఉంటే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముక్కలైన సందర్భంలో తెలంగాణా, ఆంధ్రాలను చాలా సీనియర్ విడదీసినందుకు కాంగ్రెస్ పార్టీని, రెండు కళ్ళ భారతిలో రెండు ప్రాంతాలలో ప్రజలను మోసంచేసిన తెలుగు దేశం పార్టీని ప్రక్కన పెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రజలు 'ప్రజారాజ్యాన్ని'కి 2014లో పట్టం కట్టి ఉండేవారు. కానీ! ఒక మంచి అవకాశాన్ని చిరంజీవి చేజార్చుకున్నారు.

జనాకర్షణగానే మిగిలేనా జనసేన ? :

మెగాస్టార్ వారసునిగా సినిరంగంలో పవర్‌స్టార్‌గా ఎదిగిన పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలో కూడా అన్న చిరంజీవి వెనుక అడుగులు వేస్తూ, ఎదగాలనుకున్న ఆశ అడిలోనే నిరాశ కావడంతో, ఆయనలో బలంగా రాజకీయాలపై వున్న మక్కువతో 14 మార్చి 2014న 'జనసేన పార్టీ'ని స్థాపించారు.

సరైన సమయం, సందర్భం చూసుకోకుండా, ఏ విధమైన ప్రణాళిక, వ్యవస్థ లేకుండా పార్టీని ప్రారంభించారు. అలాగే ఒక రాజకీయ పార్టీగా ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో పోటీ చేయకుండానే పాత్రులకుదిగడమంటే పురిట్లోనే ఆత్మహత్య చేసుకున్నట్లే.

జనసేన పార్టీని ప్రారంభించిన వెంటనే 2014లో వచ్చిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశంతో పొత్తుపెట్టుకొని కూటమిగా ఏర్పడి కూడా జనసేన ఒక్క స్థానంలో కూడా ఎన్నికల్లో పోటీ చేయలేదు, పార్టీ అధ్యక్షునిగా పవన్ కళ్యాణ్ కూడా ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉండిపోవడం ఆయన చేసిన అతిపెద్ద తప్పు. 2014 ఎన్నికల్లో పొత్తుతో కొన్ని సీట్లలోనైనా పోటీచేసి జనసేన పార్టీ అసెంబ్లీలోకి ప్రవేశించి ఉంటే, పార్టీకి ప్రజల్లో గుర్తింపు వచ్చి వుండేది. అదేవిధంగా 2014లో వున్న ప్రజాదరణతో పవన్ కళ్యాణ్ కూడా తప్పకుండా విజయం సాధించి, అసెంబ్లీలో అడుగుపెట్టి, తమ స్థాయిని నిరూపించుకొని ఉండేవారు. కానీ పోటీచేయకపోవడం అనే నిర్ణయం కారణంగానే పార్టీ తీవ్రంగా నష్టపోయింది. అన్ని వర్గాలలో నమ్మకాన్ని కోల్పోయింది.

పార్టీ పెట్టిన 5 సం.ల తర్వాత కూడా వ్యవస్థాగతంగా కేంద్ర కమిటీ, జిల్లా, మండల, గ్రామ, వార్డు, బూత్‌స్థాయి కమిటీల నిర్మాణం చేపట్టకుండా తాత్సారం చేసి చివరకు ఎన్నికల ముందు బి.జె.పి., టి.డి.పి. పార్టీలకు గుడ్‌బై చెప్పి రాష్ట్రంలో ఏ విధమైన బలం లేని కమ్యూనిస్టి పార్టీలు మరియు బహుజన సమాజ్ పార్టీలతో జట్టుకట్టి 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేశారు. 175 స్థానాల్లో 5.5% ఓట్లను సాధించి ఒక్క స్థానాన్ని మాత్రమే గెలుచుకున్నారు. పార్టీ అధ్యక్షుడుగా పవన్ కళ్యాణ్ రెండు స్థానాలలో పోటీచేసి రెండు స్థానాలలోనూ ఓటమి పాలయ్యారు. ఇది పార్టీకి శరాఘాతమే.

2019 ఎన్నికల తరువాత జనసేన తిరిగి బి.జె.పి. పార్టీతో పొత్తుపెట్టుకుంది. ఆ తరువాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.జె.పి.తో పొత్తు ఉన్నా కూడా తెలుగు దేశంతో అవగాహనతో పనిచేసిందనే విమర్శలు వచ్చాయి. భారతీయ జనతాపార్టీ తెలుగుదేశంతో పొత్తును ఎంత వ్యతిరేకిస్తున్నప్పటికి జనసేనాని పవన్ కళ్యాణ్ మాత్రం ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలినివ్వనని పదేపదే చెబుతూ, పార్టీలను, ప్రజలను ఒక అయోమయానికి గురి చేస్తున్నారు. ఇలా స్థిరత్వం లేకుండా పొత్తుల మార్పులు, ప్రకటనలతో కాలయాపన తప్ప రాజకీయ పార్టీగా ఎదగడానికి పరిణితితో పనిచేయడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

పార్టీ పెట్టి 9సం.లు పూర్తి కావస్తున్నా జనసేన పార్టీ పరిస్థితి మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడలానే ఉంది. జనసేనాని మీటింగ్‌లకు మాత్రం యువత భారీగా తరలి వస్తున్నారు. కానీ! ఆ యువశక్తిని సక్రమంగా వినియోగించుకుని పార్టీ బలపడటానికి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి తగ్గ ప్రణాళికలు లేకపోవడం పెద్ద లోటు.

ఎందుకంటే! ఇది ఒక ప్రాంతీయ పార్టీ. ప్రాంతీయ పార్టీలంటేనే వ్యక్తిగత పార్టీలు. వీటిలో నాయకుల మాటలకు విలువ ఉండదు. ప్రజాస్వామ్యం మచ్చుకైనా

ఉండదు. అందుకే పదిమంది మేధావుల సహకారం తీసుకోవడం, సమిష్టిగా పనిచేయడం ఉండదు.

(మిగతా రేపటి సంచికలో)

ఈనెల 15న తెలుగుదేశం- జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 15న ఉదయం 10 గంటలకు అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం-జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం జరుగుతుందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ , అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పరుచూరి భాస్కర్ రావు తెలిపారు.నేపు అనకాపల్లి పట్టణం, శ్రీ ఉపుల చంద్ర శేఖర్ కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశంలో 500మంది ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని అన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి కార్యాచరణపై చర్చిస్తామని , ఇరు పార్టీల నేతలు కలియక జరుగుతుందని చెప్పారు.రేపటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు, టీడీపి పొలిట్‌బ్యూరో పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీష్, జనసేన జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, ఇరువురు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధంశెట్టి సీల బాబు,పచ్చికూర రాము, ఆళ్ళ రామచంద్రరావు, సబ్బవరపు గణేష్, సురి సతీష్ కుమార్, జనసేన నాయకులు మంగా ఈశ్వర్, గంటా గోవింద, బుద్దిరెడ్డి చిన్నా, పావడ సన్యాసి రావు, పల్లెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కన్వీనర్‌గా రాజు

రావికమతం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గం నుండి జనసేన పార్టీ తరపున పివి ఎన్ ఎన్ రాజు ను మరొక సారి పార్టీ నియోజకవర్గం ఇంచార్జి గా నియ మించింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజ కవర్గలు కి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇంచార్జి ను నియమించారు. చోడవరం నియోజకవర్గం నుండి పివిఎస్ఎన్ రాజు నియమించ బడ్డారు. ఈ సందర్భంగా రావికమతం మండలం నాయకులు, రాజు అభిమానులు, పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసారు.

సింహాచలం దేవస్థానం గోశాలలో వృషభోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం ఉదయం 10 గంటలకు సింహాచలం దేవస్థానం వారి గోశాల లో వృషభోత్సవం ఆలయ కార్యకారి నిర్వహణ అధికారి ఎన్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ధర్మకర్తలు దినేష్ రాజు రాజేశ్వర సతీష్ వృషభోత్సవం వైభవంగా జరిపారు. ఈ మహోత్సవం సింహాచలం దేవస్థానము వారి సౌజన్యం తో ఆంధ్రప్రదేశ్ గో ఆధారిత ప్రకృతి రైతుల సంఘం వారు సమిష్టిగా నిర్వహిస్తున్నారు.

వృషభం(నంది) భారతదేశపు సాంస్కృతిక వారసత్వానికి సజీవ చిహ్నం. హరప్పా మొహంజదారో నాగరికతలో వృషభాని(నంది)కి విశేష ప్రాధాన్యం ఇవ్వబడిందని తెలిపారు.

మన దేశానికి రైతు వెన్నెముక అయితే ఆ రైతుకు వెన్నెముక వృషభం (నంది).

నాలుగు దశాబ్దాల క్రితం వరకు మన దేశంలో వృషభాలను (ఎద్దులను) పాలం దున్నడానికి, పండిన పంటను, సరుకుల రవాణాకు, మనుషుల ప్రయాణానికి ఉపయోగించేవారు.

సేంద్రియ ఎరువుల తయారీకి అవసరమైన పేద ఎద్దుల వల్ల కూడా లభ్యమయ్యేది.

చక్కగానుగ ద్వారా సహజ పద్ధతిలో నూనెలు ఉత్పత్తి చేయడానికి ఎద్దులు ఉపయోగపడేవి.

జల్లికట్టు, బండలాగుడు పోటీలు, ఎద్దబండ్ల పరుగు పందేలు మొదలైన పశువుల క్రీడల ద్వారా ఎద్దులు గ్రామీణ భారతీయులకు వినోదాన్ని పంచుతుండేవి.

వృషభాలు గంగిరెద్దులుగా అలంకరిం పబడి సంక్రాంతి పండుగకు శోభను, కలను తెచ్చేవి.

పరమేశ్వరుని వాహనంగా వృషభాన్ని (నంది) తరతరాలుగా పూజించడం అనేది మన భారతదేశ సంస్కృతిలో భాగము.

కానీ ఇని గతం.

మన భారతదేశ సంస్కృతితో విడదీయలేని సంబంధం ఉన్న వృషభం నేడు మనదేశంలో ప్రాధాన్యాన్ని కోల్పోతూ అంతరించే దశకు వస్తుంది.

పాలాలు దున్నడానికి, సరకు రవాణాకు ట్రాక్టర్లు రావడంతో వృషబాల (ఎద్దుల) ప్రాధాన్యం తగ్గిపోయింది.

నీటి కొరత,పశుగ్రాసం లభ్యం అవ్వక పోవడంతో రైతులు విధి లేని పరిస్థితుల్లో వృషభాలను కబేళాలకు అమ్మడం వల్ల ఎద్దుల సంఖ్య తగ్గిపోతుంది.

అవులకు కృతిమ గర్భధారణ చేసి కేవలం పెయ్య అవు దూడలను సృష్టించడం వల్ల కూడా ఎద్దుల మనుగడ ప్రశ్నార్థకం అవుతోంది.

పూర్వీకులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఎద్దుల ప్రాధాన్యత గుర్తించి ప్రతి సంవత్సరం కార్తికమాసం మొదటి రోజున వృషభోత్సవం జరిపేవారు. నందిని అలంకరించి ,పూజించి గ్రామం మంతా ఊరేగించేవారు.

22 వార్డులో పీతల గోవింద్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం 22 వార్డ అధ్యక్షులు పీతల గోవింద గారి ఆధ్వర్యంలో సచివాలయం నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డును దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సచివాలయం కన్వీనర్ 22వ వార్డు మహిళా అధ్యక్షురాలు వి శశకల ముస్లిం మైనార్టీ లీడర్ ఎస్కే కుదాబాష 152 సచివాలయం కన్వీనర్ డి స్వాతి పాల్గొన్నారు.

అసలు అక్కడ పురందేశ్వరికి ఓటు ఉందా?: విజయసాయి

ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. కారంచేడు 145 బూత్ లో బీజేపీకి కేవలం 6 ఓట్లు మాత్రమే పడ్డాయని అసలు అక్కడ పురందేశ్వరికి ఓటు ఉందా? అని ఆయన ప్రశ్నించారు. మీ సొంత పార్టీకి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఓటు వేయలేదా? అని అడిగారు. మీ బావ పక్షపాతిని మీకు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కంటగింపు అయిపోయిందని విమర్శించారు. బీజేపీలాంటి సిద్ధాంతాలు ఉన్న పార్టీలో సిద్ధాంతాలను గాలికి వదిలేసి మీరు ఎన్ని రోజులు ఉంటారని ప్రశ్నించారు. గట్టిగా మాట్లాడితే మా ఓటు అక్కడ లేదు, వైజాగ్ లోనో రాజంపేటలోనే ఉండిపోయిందని బొంకుతారని ఎద్దేవా చేశారు.

గజ వాహనం పై హరి హర సుతుడు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో వెంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం లో కార్తిక మాసం పురస్కరించుకొని ఈరోజు ఉదయం 4 గంటల ప్రాంతం నుండి కూడా శ్రీ అయ్యప్ప స్వామి వారి ఉత్సవ విగ్రహం ని గజ వాహనం పై ఆలయం దగ్గర నుండి ఊరేగింపు గా గ్రామ పుర విధుల్లో ఊరేగింపు కార్యక్రమం భక్తి శ్రద్ధలు తో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు వేప ప్రసాద్, గురు స్వామి పచ్చిగోళ్ల సంతోష్, నరసింగరావు, అధ్యర్యంలో గ్రామ పుర విధుల్లో ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కి సుమారు 200 మంది స్వామి మాల వేసిన వారు, భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి శరణు ఘోష, మంగళ వాయిద్యాలు,భజనలు మధ్య ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

2024లో వైసిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలి : కోలా గురువులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ అకుంఠిత దీక్షతో అంకితభావంతో పనిచేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కోలా గురువులు పిలుపునిచ్చారు. ఎండాడ లా కాలేజ్ రోడ్ లో గల వైసిపి కార్యాలయంలో కోలా గురువులు ఆధ్వర్యంలో పార్టీ విశాఖపట్నం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల జోనల్ ఇన్చార్జులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా గురువులు మాట్లాడుతూ ఈ నెలలో ప్రారంభం కాబోయే రెండో విడత సామాజిక సాధికార యాత్ర (బస్సు యాత్ర) ను విజయవంతం చేయాలని కోరారు, అదేవిధంగా ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలన్నారు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతమైందని, ఆ కార్యక్రమాన్ని కూడా ప్రచారం చేయాలని తెలియజేశారు. అనంతరం కోలా గురువులు అధ్యక్షతన ఏర్పాటైన నూతన కమిటీ సభ్యులందరికీ శాలువా తో సత్కరించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దాము సుబ్బారావు, పీల ఉమారాణి, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు జి రవి రెడ్డి, జోనల్ ఇన్చార్జిలు కలిదండి బద్రినాథ్, పంకాయల మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు అధ్యక్షతన నూతనం గా నియమించబడిన , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గపల్లి అప్పల రాజు, నీలపు వెంకట రమణా రెడ్డి, మసిన లక్ష్మి, పళ్ళ చిన్న తల్లి, కోమటి శ్రీనివాసరావు, రోజా గోండుల రాణి, కోశాధికారి బి. ఉమా మహేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి మద్దిల వెంకట రమణ, జిరు వెంకట రెడ్డి, మణిశెట్టి నాగేశ్వరరావు, సంకాబతుల సన్యాసిరావు, బులుసు జగదీష్, లంకా భాస్కర్ రావు, నరగదం వెంకట లక్ష్మి, పల్లక కృష్ణ, జిల్లా పార్టీ కార్యనిర్వాహక సభ్యులు పిల్లా సూరి బాబు, పందిరి విజయ కుమార్, పాతున నూరి బాబు, యానంరెడ్డి రమణారెడ్డి, గరికిన ధన లక్ష్మి, పీలా వెంకట పరదేశి నాయుడు, కందిమళ్ల రాజ శేఖర్, కోదూరు సుశీల, కె. శ్రీనివాస్ రాజు, కోటనాన రవి, పేరం రామకృష్ణ రెడ్డి, నడిగుట్ల సూర్య నారాయణ, అనుబంధ జిల్లా అళ్ళ శివగణేష్, అదాల కృపా జ్యోతి, కలిదిండి బంద్రినాథ్, మొకర అప్పల నాయుడు ఏ అన్నమయ్య, మాన్యాల శ్రీనివాస్, బోని శివ రామ కృష్ణ, పెంద్ర అప్పన్న, వానపల్లి ఈశ్వరరావు, బయ్యవరపు రాధ, చిక్కా సత్యనారాయణ, బోండా ఉమామహేశ్వర రావు, లెంక రాంబాబు, అడ్డేపల్లి రవిబాబు, మేది ఆనంద్ ప్రసాద్ (బాల్జీ నాయుడు)కు సత్కరించారు.

ఆదివాసీ జిల్లాలో ఆదివాసులకు ఉద్యోగం పై గవర్నర్ స్పష్టత ఇవ్వాలి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభానికి గౌరవ రాష్ట్రపతి గవర్నర్లు వాడుకోవడం మోడీ ప్రభుత్వానికి తగదు.జి.ఓ నెం.3 రిజర్వేషన్ను చట్టబద్ధతపై గవర్నర్ మౌనం వహించడం సరికాదు. ఆదివాసీ జిల్లాలో ఆదివాసులకు ఉద్యోగం ఇవ్వకుండా ఆదివాసీ సమ్యలపై పర్యటన చేయకుండా వికసిత్ సంకల్ప్ యాత్ర పేరుతో రాష్ట్ర గవర్నర్ ఏజెన్సి ప్రాంతంలో పర్యటించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.

5వ షెడ్యూల్ ఏరియా క్లాజ్ -1 ప్రకారం గవర్నర్కు వున్న విశేష అధికారాన్ని సుప్రీంకోర్టు ఛాలెంజ్ చేసి జి.ఓ నెం.3 ని రిజర్వేషను రద్దు చేసింది. 5వ షెడ్యూల్డ్ క్లాజ్ - 2 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు ద్వారా స్థానిక ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్కు చట్టబద్ధత కల్పించవచ్చని గిరిజన సలహా మండలి తీర్మానం చేసినా జగన్, మోడీ ప్రభుత్వానికి రాష్ట్ర గవర్నర్ గా సిఫార్సు చేయడం లేదా ఆదేశాలు జారీచేయడం పంటి చర్యలు నేటికి పూనుకోలేదు. జి.ఓ నెం. 3 రిజర్వేషన్ రద్దుచేసి నేటికి 3 సంవత్సరాలు అవుతున్నా పునరుద్ధరించక పోవడంతో ఆదివాసీ యువతీ, యువకులు తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నారు.

గురుకులం, ఏకలవ్య పాఠశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు గిరిజనేతరులతో భర్తీ చేశారు. నేడు ఐటిడిఎఏస్ లో భర్తీచేస్తున్న 22 ఉద్యోగాలు కూడాగిరిజనేతరులతో భర్తీకి నోటిఫికేషన్ జారీచేశారు. 5వ షెడ్యూల్డ్ స్ఫూర్తికి విరుద్ధంగా

ఆదివాసీ జిల్లాలోఆదివాసీలకు ఉద్యోగం ఇవ్వకుండా నోటిఫికేషన్ జారీచేస్తునా గవర్నర్ ప్రేక్షకపాత్ర వహించడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలో తీవ్రమైన రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుంది. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్లు ఆదివాసీ ప్రాంతాలకు ప్రత్యేక ప్రతినిధులుగా విశిష్ట అధికారాలు కలిగివున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వున్న గవర్నర్ వ్యవస్థ ఆదివాసీ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.

హైడ్రో పవర్ ప్రాజెక్టు లాంటి సహజ వనరులను అదానీ కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం అటవీనరక్షణ చట్టాన్ని సవరించింది. ట్రైబల్ సబ్లాన్ను రద్దుచేసింది. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసింది. మణిపూర్ ఆదివాసీలపై పైశాచిక దాడిని నివారించలేక పోయింది. నిరుద్యోగంతో ప్రజలు ఎక్కడికక్కడ తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. పాలవరం ప్రాజెక్టు పేరుతో సుమారు 3లక్షల మంది ఆదివాసీలు నిర్వాసితులవుతున్న వారి హక్కులు రక్షణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దిశానిర్దేశం గవర్నర్ గారు చేయవలసి వుంది.కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో ఐఏఎస్, ఐపీఎస్ లను ఆర్ఎస్ఎస్ ప్రచారకులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రచారం ద్వారా గిరిజనులను మధ్య పెట్టేందుకు మన్యం పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాలను ఎన్నుకొన్నదని, రాబోయే ఎన్నికల్లో ఓట్లు గుంజుకునేందుకే అధికారుల బాధ్యతలను దుర్వినియోగం చేస్తున్నదన్నారు.

మోడీ హయాంలో దేశం విలాప భారత్ గా మారుతున్నది. కరువు కాటకాలు, ఆత్మహత్యలు, అధిక ధరలు, మహిళలు దళితులు ఆదివాసీలపై అత్యాచారాలపై భరతమాత విలపిస్తున్నదన్నారు.

ఆదివాసీ మహిళా అయినా భారతదేశ రాష్ట్రపతి ముర్మును నూతన పార్లమెంట్ భవనం ప్రారంభానికి ఆహ్వానం పంపకుండా అవమానపర్చి విమర్శలకు గురైన మోడీ ప్రభుత్వం ఆదివాసీలను మభ్యపెట్టడానికి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో ఆదివాసీ ప్రాంతంలో రాజకీయ ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రను, కేంద్ర ప్రభుత్వ విధోహాన్ని, ఆదివాసీలకు చేసిన అన్యాయాన్ని ఎక్కడికక్కడ నిలదీసి ప్రశ్నించాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుంది.అధికారులు ఇలాంటి తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టవద్దని కోరుతున్నాం.బిజెపి విద్వేష రాజకీయ ప్రయోజనాల కోసం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించకూడదని కోరారు.

అయ్యప్ప స్వామి నిత్య అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో అవంతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జోన్‌లో ఉన్న శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి ధ్యాన మందిరం సేవా సంఘం లో ఈరోజు నుంచి 45 రోజులు వరుకూ నిత్య అన్నదాన సంతర్పణ కార్యక్రమం సేవా సంఘం వారు ఈరోజు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన సంతర్పణ కార్యక్రమం కి విచ్చేసి అయ్యప్ప స్వామి ఆశిస్సులు పొందుకొని ధ్యాన మందిరం లో స్వామి వారి సన్నిధిలో కాసేపు పూజలో పాల్గొని భక్తులకు స్వామి వారి ప్రసాదం మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు వితరణ చేసారు. అనంతరం శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి ధ్యాన మందిరం సేవా సంఘం నూతన పునర్నిర్మాణం ను అవంతి ప్రారంభోత్సవం చేసారు.

ఎమ్మెల్సీ రఘురాజుకి ఘన స్వాగతం పలికిన ఎంపీపి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): విజయనగరం జిల్లాకు చెందిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరలా సీఎం కావాలని చేప ఢుతున్న జయచేపడుతున్న పాదయాత్ర మంగళవారం యలమంచిలి మండలానికి చేరుకుంది.ఈ సందర్భంగా ఎంపిపి బోడెపు గోవింద్ ఆధ్వర్యంలో రుక్మిణిపురం, పాతిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన వైసీపీ శ్రేణులు ఎమ్మెల్సీ ఘన స్వాగతం పలికి రఘురాజుకు సంఘీభావం తెలిపారు.ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ 'జయహో జగనన్న చలో తిరుమల' పేరుతో చేపడుతున్న పాదయాత్ర 43 రోజుల పాటు 820 కిలోమీటర్ల దూరం కొనసాగుతుందన్నారు. పాదయాత్రలో ఆయనకు పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు అన్ని చోట్ల అపూర్వ స్వాగతం చెప్పుతున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రూరల్ అధ్యక్షులు కొల్లి త్రినాథ్,మండల,గ్రామ ప్రజాప్రతినిధులు,వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పుస్తక సంపద విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణ మున్సిపాలిటీలో గల శాఖా గ్రంథాలయం నందు మంగళవారం గ్రంథాలయ అధికారి వి.ఆనంద్ ఆధ్వర్యంలో శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ పతకావిష్కరణ చేసి, బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించారన్నారు. నెహ్రూకు పిల్లలంటే చాలా ప్రేమని అందుకే ఆయనను చాచాజి అని పిలుచుకునేవారన్నారు. భారత దేశ తొలి ప్రధానిగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎ.పూరిజగన్నాథం,రిటైర్డ్ ఉపాధ్యాయులు వై.అప్పారావు,షేక్ అబ్దుల్లా, ఎస్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు జి.సత్యనారాయణ, సూరిబాబు,ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జ.ఏసుదాస్,పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒబెరాయ్ హోటల్స్ చైర్మన్ కన్నుమూత

ఒబెరాయ్ హోటల్స్ చైర్మన్ కన్నుమూశారు. ఒబెరాయ్ గ్రూప్ గౌరవ చైర్మన్ పిఆర్ఎస్ ఒబెరాయ్ మంగళవారం ఉదయం కన్నుమూశారు. 94 ఏళ్ల వయసులో ఆయన ప్రశాంతంగా కన్నుమూశారని ఒబెరాయ్ గ్రూప్ ప్రకటించింది. తమ ప్రియతమ నాయకుడు పిఆర్ఎస్ ఒబెరాయ్ కన్నుమూశారని తీవ్ర విచారంతో తెలియజేస్తున్నామని గ్రూప్ అధికార ప్రతినిధి వెల్లడించారు.

పర్యాటక శాఖి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రాంతంలోని రాష్ట్ర పర్యాటక శాఖలో పని చేస్తున్న ఒప్పంద, దినసరి వేతన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు, ఏపీ పర్యాటక శాఖలో ఒప్పంద, మానవ వనరుల, దినసరి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారని తెలిపారు. ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులందరిని క్రమబద్ధీకరిస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, పదోన్నతి సౌకర్యం కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, చనిపోయిన వారి దహన సంస్కారాలకు రూ.25 వేలు చెల్లించాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, బ్యాగ్ పోస్టుల్లో గిరిజనులనే నియమించాలని, పర్యాటక భవనాలకు మరమ్మతులు చేపట్టాలని, ఏజెన్సీ కార్మికులకు బస్సు పాస్, ఏజెన్సీ అలవెన్సు వంటి వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ని వినతిపత్రాలిచ్చినా యాజమాన్యం స్పందించక పోవడంతో సమ్మె అనివార్యం మైందని తెలిపారు. వెంటనే ఉద్యోగుల సమస్యలపై యూనియన్ ప్రతినిధులతో టూరిజం కార్పొరేషన్ చర్చించి పరిష్కరించాలని లక్ష్మణ డిమాండ్ చేశారు.

దండగ అనే వ్యవసాయం పండగలా సాగాలి అంటే జగనన్న రావాలి అంటున్న అవంతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా 89 వార్డు (ఎల్లపువాని పాలెం) లో రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం లో బాగంగా అవంతి గారి చేతులు మీదుగా వైసిపి పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగింది.

రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం ని వాడ వాడలా ప్రతీ గడపకు చేరేలా ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన పాలనను చెరేలా నాయకులు కార్యకర్తలు భాద్యత తో పని చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే విషయాన్ని వివరణ పూర్వకంగా తెలిపే బుక్ లెట్ ను మహిళలకు అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా అందిస్తడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 89వ వార్డు వైసిపి శ్రేణులు సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు - కార్యకర్తలు పాల్గొన్నారు.

డా.పి.జగదీశ్వర రావు ఆధ్వర్యంలో సాన్స్ గోడపత్రిక అవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.పి.జగదీశ్వర రావు గారి సమక్షంలో డా.రమాదేవి, రాష్ట్ర ప్రోగ్రాం అధికారి, ఎన్‌హెచ్‌ఎం వారి చేతుల మీదుగా సాన్స్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సాన్స్ ప్రోగ్రాం పిల్లలలో న్యుమోనియా లక్షణాలు మరియు తీవ్రమైనటువంటి న్యుమోనియా లక్షణములు, దగ్గు, జలుబు ఎక్కువ రావటం, అధిక జ్వరం తో ఉండటం, శ్వాస తీసుకొనే సమయంలో డొక్కలు ఎగురవేయటం మొదలగు లక్షణములు గుర్తించిన వెంటనే దగ్గరలో గల ఆరోగ్య కేంద్రమునకు తీసుకు రావాలని డాక్టర్ సలహాలు పొందాలని తెలియచేసారు. డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ ఈ సాన్స్ ప్రోగ్రాం ఈ నెల 12 వ తేది నుండి ఫిబ్రవరి 28 వరకు ప్రతీ ఆరోగ్య కేంద్రములోను నిర్వహించడం జరుగుతుందని, ఈ న్యుమోనియా లక్షణములు ఎక్కువ సార్లు శ్వాస తీసుకోవడం, నీరు త్రాగలేకపోవడం, ఆహారం తినలేక పోవడం, శ్వాస తీసుకొనే సమయం లో గురక రావడం, నీరసంగా, మత్తుగా ఉండడం మొదలగు లక్షణములు పిల్లలలో కనిపించిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వచ్చి చికిత్స పొందవలెను.

తదుపరి డా.ఎస్.జీవనరాణి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వారు మాట్లాడుతూ న్యుమోనియా నుండి రక్షించుకొనుటకు, ముఖ్యంగా చంటి పిల్లలకు పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు పట్టించ వలెను. పుట్టిన వెంటనే 6 నెలల వరకు తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వవలెను. త్రాగునీటి పాత్రలపై మూతలు పెట్టవలెను, బిడ్డకు ఆహారం పండే ముందు, పెట్టే ముందు, పెట్టిన తరువాత, మల మూత్రములు శుభ్రం చేసిన తరువాత చేతులు శుభ్రంగా కడుగవలెను. చలి కాలంలో పిల్లలకు పూర్తిగా బట్టలతో కప్పి ఉన్ని దుస్తులను ధరించవలెను. పిల్లలకు సంపూర్ణ మరియు సమయానుకూలంగా టీకాలు ఇప్పించండి. ఇంట్లో పొగ లేకుండా కిటికీ లను తెరిచి ఉంచండి అని తెలిపారు.

ఈ సమావేశంలో డా.వి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, వి.నాగేశ్వర రావు, డెమో, డా.జగదీష్ ప్రసాద్, DSO, శ్రీమతి మనోరమ, DPHNO, వి.నాగభూషణం, MPHEO మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సేవలు మరువలేనివి- ఎంపీపీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): దివంగత మాజీ దేశ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సేవలు మరువలేనివని ఎంపీపీ బోడెపు గోవింద్ పేర్కొన్నారు.మండలంలో గల జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు బాలల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ బోడెపు గోవింద్ విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నెహ్రూకి పిల్లలన్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమని నెహ్రూ ఎక్కడికెళ్లినా పిల్లల దగ్గరకు వెళ్లి మరీ అప్యాయంగా పలకరించేవారన్నారు.

పిల్లలకు కూడా పండిట్ నెహ్రూ అంటే అమితమైన ప్రేమ కనుక ఆయనని ముద్దుగా చాచాజి అని పిలుచుకునే వారన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాస్త్రి,సీనియర్ వైసీపీ నాయకులు సేవాపతి రాము, మాజీ సర్పంచ్ ఎల్లపు శ్రీరాములు, పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పాడేరు అసెంబ్లీ టీడీపీ, జనసేన సమన్వయ కమిటీ భేటీ నేడు

పాడేరు, (విశాఖ సమాచారమ్): జనసేన టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం పాడేరు జనసేన జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జనసేన అరుకు పార్లమెంట్ కన్వినర్ ఒక ప్రకటన లో తెలిపారు.

అల్లూరిసీతారామరాజు జిల్లా జనసేనపార్టీ,తెలుగుదేశం పార్టీ పొత్తుల్లో భాగంగా నియోజకవర్గ స్థాయిలోను మొదటిసారిగా 15.11.2023 వ తేదీన ఉదయం 10.30 గంటలకు జనసేనపార్టీ కార్యాలయం వేదికగ సమన్వయ సమావేశం జరగనుందని జనసేనపార్టీ తరుపున సమన్వయ కర్తగా నియమితులైన జనసేనపార్టీ పాడేరు, డా..వంపూరు గంగులయ్య (అరకు పార్లమెంట్ ఇన్చార్జ్) ఈ సందర్భంగా పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ ముఖ్య నేతలు,తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు పాల్గొంటారని తెలియజేసారు.జనసేనపార్టీ వివిధ మండలాల ముఖ్యనేతలు విధిగా హాజరుకావలన్నారు.

స్కిల్ కేసులో టిడిపికి సీఐడీ నోటీసులు

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపికి ఏపీ సీఐడీ నోటీసులు ఇచ్చింది. పార్టీకి సంబంధించిన ఖాతాల వివరాలను ఈనెల 18లోపు ఇవ్వాలని అందులో పేర్కొంది. ఈ మేరకు టిడిపి కేంద్ర కార్యాలయానికి సీఐడీ కానిస్టేబుల్ వెళ్లి కార్యాలయ కార్యదర్శి ఆోక్‌బాబుకు ఈ నోటీసులు అందజేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు నేపథ్యంలో పార్టీ ఖాతాలోకి వచ్చిన విరాళాల వివరాలు కావాలని నోటీసుల్లో సీఐడీ పేర్కొంది. సీఐడీ అధికారులు వేధిస్తున్నారంటూ ఇప్పటికే టిడిపి హైకోర్టును ఆశ్రయించింది.

డైట్ కళాశాల లో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు న బాలల దినోత్సవం గా జరుపుకుంటాము.అని కళాశాల ప్రిన్సిపాల్ దాడి రత్నాకర్ తెలిపారు. రత్నాకర్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం రాక ముందు బ్రిటిష్ పాలనలో దారుణమైన పరిస్థితులను ఎదుర్కొన్న భారతదేశాన్ని.. స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి దేశ ప్రధానిగా పురోగమనం వైపు నడిపించడంలో ఆయన చూపించిన దార్శనికత, ఆయన ఉదాత్త భావాలు ప్రతి ఒక్కరికీ మార్గనిర్దేశనం. పిల్లల పట్ల ఆయనకు ఉన్న అమితమైన ఇష్టం కారణంగా దేశానికి ప్రధానిగా ఉన్నప్పటికీ ఎక్కడికి వెళ్ళినా పిల్లలను అప్యాయంగా పలకరించేవారు. వారిని దగ్గరకు తీసుకునే వారు. దీంతో పిల్లలంతా ఆయనను చాచా నెహ్రూ అని పిలిచేవారు. ఆయనకు గులాబీ పువ్వులు అంటే ఎనలేని మక్కువ. దీంతో ఆయనకు గులాబీ పువ్వులను ఇచ్చి మరీ పిల్లలు ఆయన మట్టూ చేరేవారు.దేశ స్వాతంత్రం కోసం అవిశ్రాంతంగా కృషి చేసి, బ్రిటిష్ పాలన పోయిన తరువాత భారతదేశ అభ్యున్నతికి ఎంతగానో సేవలందించిన పండిట్ నెహ్రూ 1964వ సంవత్సరంలో మరణించారు. ఆయన మరణించిన తరువాత ఆయనకు గౌరవంగా నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. నాటి నుంచి నేటి వరకు నవంబర్ 14వ తేదీన చిల్డ్రన్స్ డే జరుపుకుంటున్నాం. అంతకు ముందు భారత దేశంలో కూడా చిల్డ్రన్స్ డే నవంబర్ 20వ తేదీన జరుపుకునేవారు రత్నాకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు, ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. సుధీర్ కుమార్,మరియు ఎన్. ఎస్. ఎస్ వాలెంటీర్ లు, వివిధ విభాగాధి పతులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణం కి భూమి పూజ

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో కవగుంట గ్రామంలో రామలయం కు వెళ్ళే వీధి రోడ్డు సి. సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి సర్పంచ్ దారి సూర్య కుమారి వరహాలు. సచివాలయం కన్వినర్ దారి వరహాలు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు గ్రామంలోని వీధి రోడ్ లు సరిగా లేకపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యేవారు అన్నారు. అంతే కాకుండా చినుకు పడితే చాలు రోడ్డు చెరువులను తలపించేవన్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ స్థానికాసన సభ్యులు కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకు వెళ్ళగా తక్షణమే స్పందించిన ధర్మశ్రీ జి.జి.ఎం. పి పథకంలో 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు అన్నారు. వాటితో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దీంతో గ్రామ ప్రజలకు కొంత వేద తీరినట్లు అయ్యింది. శాసన సభ్యులు. ఎంపీపీ, జెడ్పీటీసీ, సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వము సంక్షేమ పథకాలు తో పాటు అభివృద్ధి పనులుపైన కూడా దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పి. రాము, కె. రాజారావు, మాజీ వార్డు సభ్యులు వి. అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ పి. నాయుడు బాబు, ఈశ్వరరావు, శ్రీరాము మూర్తి,. రాజు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే జ్ఞాన సంపద

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ దేశాల కంటే మన దేశంలో పుస్తకాలు అధికమని, మన పుస్తకాలే జాతీయ సంపదని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ అభివర్ణించారు. పుస్తక పఠనంతో జ్ఞాన సంపద సాధ్యపడుతుందని, డా. బి.ఆర్.అంబేద్కర్ సైతం పుస్తక పఠనం ద్వారానే భారత రాజ్యాంగ సృష్టి కర్త అయిన సంగతిని ఆమె గుర్తుచేశారు. మంగళ వారం జిల్లా కేంద్ర గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమా నికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలను వేసి, నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన గ్రంథాలయా లలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, అయితే వాటిని వినియోగించు కోవడంలో విఫల మవుతున్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినప్ప టికీ ప్రతి ఒక్కరికి పుస్తక పఠనం తప్పనిసరి అని తెలిపారు. సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలంటే జ్ఞాన సంపద అవసరమని, పుస్తక పఠనం ద్వారానే అది సాధ్యపడుతుందని వివరించారు. ప్రపంచ దేశాల్లోని రాజ్యాంగాలను పఠనం చేసిన తదుపరి అంబేద్కర్ సైతం దేశ పరిపాలనకు మూలమైన భారత రాజ్యాంగానికి రూపకల్పన చేశారని స్పష్టం చేశారు. కావున ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని, ఇందుకు గ్రంధాల యాలు ఎంతగానో దోహద పడతాయని చెప్పారు. ప్రతి విద్యార్థి తీరిక సమయంలో తల్లితండ్రులతో కలిసి వారంలో ఒకసారైన గ్రంధాలయాలను సందర్శించి, భావి భారత పౌరులుగా ఎదగాలను ఆమె ఆకాంక్షించారు.

స్థానిక కార్పొరేటర్ జె.బిపిన్ కుమార్ జైన్ మాట్లాడుతూ గ్రంధాలయాలు పుస్తక భాండాగారాలని, వాటిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యకు పుస్తక పఠనం తప్పనిసరి అని, ఇందుకు గ్రంధాలయాలు దోహదపడతాయని తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంధాలయంకు సరైన భవనం, వసతులు లేవని కార్యదర్శి తెలిపారని, స్థానిక ప్రభుత్వ భవనంలోకి మార్పు చేసేందుకు, అదే విధంగా కంప్యూటర్, హై స్పీడ్ నెట్ సౌకర్యం కొరకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సి.హెచ్. వెంకటరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది నవంబర్ 14 నుండి 20 వరకు గ్రంధాలయ వారోత్సవాలు జరుపుకుంటున్నా మన్నారు. మనిషి తలరాతను మార్చేది గ్రంథాలయాలని, ఇక్కడ అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయ న్నారు. నేటి తరానికి గ్రంధాలయ విశిష్టతను తెలిపేందుకు దేశం వ్యాప్తంగా వారోత్సవాలు జరుపుకుంటు న్నట్లు వివరించారు. 15న పుస్తక ప్రదర్శనల ఏర్పాటు, వ్యాస రచన పోటీలు ఉంటాయన్నారు. 16న గ్రంధాలయ ఉద్యమకారులకు నివాళు లు, వక్తృత్వ పోటీలు, 17న కవితా దినోత్సవం, సెమినార్లు, రచయితల సందేశాలు,18న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆటలు, పాటలపోటీలు ఉంటాయని తెలిపారు.19న మహిళా దినోత్సవం, 20న జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఉప గ్రంధాలయాధి కారి పి.వి.నూకరాజు, విశ్రాంత లైబ్రరియన్ పోతురాజు, రాము మాస్టారు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ 30 గంటల దీక్ష జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కృష్ణా జలాల పునః పంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గజిట్ నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని, రాష్ట్రంలో కరువు పీడిత మండలా లను తక్షణమే. ప్రకటించి యుద్ధప్రాతి పదికన సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు డిమాండ్ చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయిన ప్రాంతా లను కరువు మండలాలుగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టా లని, కృష్ణ జలాల పునః పంపిణీపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ రద్దు కోరుతూ నవంబరు 20, 21వ తేదీల్లో విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన 30 గంటల నిరసన దీక్ష విజయవంతం కోరుతూ విశాఖలో మంగళవారం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టిఎంసిలు కేటాయించగా, విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు 512 టిఎంసిలు, తెలంగాణ కు 299 టిఎంసిలు కేటాయించిందని గుర్తుచేశారు. మిగులు జలాలపై వివాదం సుప్రీం కోర్టులో కేసు నడుస్తుండగా మోడీ ప్రభుత్వం కృష్ణా జలాలపై నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో లబ్ది పొందేందుకే బిజెపి రాయలసీమ ప్రయోజనాలను పణంగా పెట్టి కుట్రపూరితంగా నోటిఫికేషన్ విడుదల చేసిందని పైడిరాజు విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ విమల, కె సత్యాంజనేయ, జి ఎస్ జె అచ్యుతరావు, జి రాంబాబు, ఆర్ శ్రీనివాసరావు, ఎం మన్మధరావు, నాయకులు ఎన్ నాగభూషణం, ఎం శ్రీనివాసరావు, బి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

పావని మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా పండిట్ నెహ్రూ జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అక్కయ్యపాలెం లోని పావని మానసిక దివ్యాంగుల పాఠశాలలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూలు డైరెక్టర్ జి.అనురాధ నేతృత్వంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ప్రముఖ సినీ టీవీ కళాకారులు జబర్దస్త్ ఫేమ్ ప్రకాష్, సినీనటి శివ జ్యోతి, కుమారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు స్కూల్ విద్యార్థులను ఎంతగానో అలరించాయి. అదేవిధంగా స్కూలు ఉపాధ్యాయులు నేర్పించినటువంటి పలు సందేశాత్మక హాస్య లఘు నాటికలు, దేశభక్తి గీతాలు పండిట్ నెహ్రూ జన్మ విశేషాలను వివరిస్తూ దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు ఆహుతులను ఆశ్చర్యపరిచాయి.

సంతాన సాఫల్యతకు
ఆయుర్వేద మందులతో చికిత్స
కృత్రిమ పద్ధతులు కాకుండా ఎటువంటి ఆపరేషన్స్ లేకుండా మీరే మీ పిల్లలుగా పుట్టాలి అనుకునే వారు సంప్రదించండి.
Dr.R. Sivaji Ph.D,. INFERTILITY SPECIALIST
ట్రైఫోర్స్ : మీ వ్యాదులకు మీరు వాడే మందులతో పాటు వాడిన ఆయా వ్యాదులు తొందరగా శాశ్వతంగా తగ్గుతాయి ట్రైఫోర్స్ పోర్ట్ : వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్తకు వాడే మందు. ఇది నిత్య యవ్వనంతో సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘకాలం జీవించేలా చేస్తుంది.
Online & offline Cell: 94401 04422

చిల్డ్రన్స్ డే రోజు మానవమృగానికి ఉరిశిక్ష

దేశవ్యాప్తంగా చిల్డ్రన్స్ డే జరుపుకుంటోన్న ఈ తరుణంలో ఓ మానవమృగానికి కేరళ కోర్టు మరణశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ఐదేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి పాశవికంగా కడతేర్చిన నిందితుడికి పిల్లల దినోత్సవం రోజే ఈ తరహా శిక్ష విధించడంపై సార్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఏడాది జులై 28న కేరళ రాష్ట్రం కొచ్చి సమీపంలో అలువాలో నివాసం ఉంటున్న బిహార్కు చెందిన ఐదేళ్ల చిన్నారి కిడ్నాప్కు గురయ్యింది. ఆ చిన్నారికి స్వీట్లు ఆశ చూపించిన నిందితుడు తనతోపాటు తీసుకెళ్లాడు. అనంతరం చిన్నారిపై దారుణంగా అత్యాచారం చేసి గొంతుకోసి హత్య చేశాడు. తర్వాత బాలిక మృతదేహాన్ని నిర్మానుష్య ప్రదేశంలో పడేశాడు. మరుసటి రోజు చిన్నారి మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతదేహం ఉన్న పరిస్థితిని చూసి ఖాకీలు సైతం చలించి పోయారు. ముమ్మర దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నవంబర్ 4వ తేదీన ఈ కేసులో అస్ఫాక్ ఆలమ్ అనే వ్యక్తిని దోషిగా నిర్ధారించి ఎర్నాకులం పోక్సో కోర్టు ఉరిశిక్షతో పాటు ఆరు లక్షల రూపాయల జరిమానా కూడా విధిస్తూ మంగళవారం తీర్పు ఇచ్చింది.

సమాజంలో బతికే అర్హత లేదు : బిహార్కు చెందిన బాలిక కుటుంబం అలువాలో నివాసం ఉంటోంది. ఈ కేసు విషయంలో నిందితుడు మానవ మృగంలా ప్రవర్తించాడని, ఇలాంటి వ్యక్తులకు సమాజంలో బతికే అర్హత లేదని అందుకే హత్యాచారానికి పాల్పడ్డ ఆలమ్ను ఉరితీయాలని ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి కె.సోమన్ ఆదేశించినట్లు ప్రభుత్వ న్యాయవాది జి.మెహన్రాజ్ వెల్లడించారు. కేరళ హైకోర్టు నిర్ధారించిన తర్వాత మరణశిక్ష అమలు అవుతుందని ఆయన తెలిపారు. భారతీయ శిక్షాస్మృతి, పోక్సో చట్టం ప్రకారం నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించినట్లు వెల్లడించారు. బాలల దినోత్సవం రోజు వెలువడిన ఈ తీర్పుపై దేశవ్యాప్తంగా చర్చ మొదలయ్యింది. ఈ తరహా కేసుల విషయంలో సత్వర పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన ప్రాముఖ్యతపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

నెహ్రూ ఆశయ సాధనకు ప్రతీ పౌరుడు కృషి చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆశయ సాధనకు ప్రతీ పౌరుడు కృషి చేయాలని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు, డ్వెట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ కోరారు. స్థానిక నెహ్రూజంక్షన్‌లో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ విగ్రహానికి రత్నాకర్ పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లికి ప్రధాన జంక్షన్ అయిన నాలుగురోడ్ల కూడలివద్ద 2000 సంవత్సరంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదనచేసి ఇక్కడ నెహ్రూ విగ్రహం ఏర్పాటుచేసారాన్నారు. అయితే ఎంతో విలువైన నెహ్రూ విగ్రహం చుట్టు ఫ్లెక్సీ, బ్యానర్లు ఏర్పాటుచేసి ఆయన విగ్రహం కనబడకుండా చేశారని దీంతో వాటిని తొలగించేందుకు తాము చర్యలు తీసుకున్నామన్నారు. దేశానికి నెహ్రూ సుదీర్ఘంగా ప్రధానమంత్రిగా పనిచేశారన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి విగ్రహం అనకాపల్లి జిల్లా కేంద్రమైన ప్రధాన జంక్షన్‌లో ఏర్పాటుచేయడం మనకు ఎంతో గర్వకారణమని అటువంటి విలువైన విగ్రహాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. నెహ్రూ విగ్రహాన్ని పరిరక్షించే బాధ్యత డీవీఎన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ తీసుకుంటుందన్నారు. అలాగే నెహ్రూ ప్రధాని అయిన తరువాత ప్రతీ ఒక్కరూ చదువుకోవాలనే సుదుద్దేశ్యంతో పాఠశాలల్లో వారికి కావాల్సిన భోజన ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించారన్నారు. నేడు దానిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మరింతగా అమలు చేసేందుకు మధ్యాహ్న భోజన పథకంద్వారా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో జపాన్ దేశానికి చెందిన పిల్లలు ఒక ఏనుగు కావాలని ఉత్తరం ద్వారా తెలియజేయడంతో ఆ దేశానికి ఏనుగును పంపించారని, అప్పటి నుంచి నెహ్రూ జయంతి వేడుకలను జపాన్‌లో కూడా ప్రతీఏటా జరుపుకోవడం విశేషమని రత్నాకర్ పేర్కొన్నారు. అనంతరం రత్నాకర్ చేతులమీదుగా అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా ఆటో యూనియన్ సభ్యులు రత్నాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొణతాల భాస్కరరావు, సిలపరశెట్టి బాబి, కోటిపల్లి జేజిబాబు, మొల్లి రమణబాబు, వామాల కాశీ, పలకా కాసులు, కొత్తా గోపాలకృష్ణ, కటారి దేముడు, ఆళ్ల ప్రవీణ్, పలక కాసులు, కోరుబిల్లి ఆరుద్ర, రేబాక ఇంద్రకుమార్, కోటిపల్లి శ్రీను, శ్రీధరల మనోజ్, ఉండ్రాళ్ళ కన్నారావు, కొణతాల పరదేశినాయుడు, ఆడారి రవి, దాడి శ్రీను, కోటిపల్లి శ్రీను, మళ్ల పద్మ, గంగలకుర్తి భాగ్యలక్ష్మి,మళ్ళ పద్మ డీవీఎన్ కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


visakha sri sarada peetham
స్వధర్మ వాహిని
విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు
శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ
మహాస్వామి వారి
జన్మోత్సవం
17 నవంబరు, 2023 (శుక్రవారం)
కార్యక్రమములు

ఉదయం	- 08.00 గంటలకు	మహా గణపతి పూజ
ఉదయం	- 08.30 గంటలకు	సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేకం
ఉదయం	- 09.00 గంటలకు	రుద్రక్రమార్చన
ఉదయం	- 09.30 గంటలకు	రక్తదాన శిబిరం
ఉదయం	- 10.00 గంటలకు	ఆవహంతి, ఆయుష్య హెూమం
ఉదయం	-10.30 గంటలకు	పాదపూజ, భిక్షావందనం
ఉదయం	- 11.00 గంటలకు	శ్రీచరణుల అనుగ్రహ భాషణం
ఉదయం	-11.30 గంటలకు	మహా పూర్ణాహుతి
మధ్యాహ్నం	-12.00 గంటలకు	మహా అన్న ప్రసాద వితరణ
మధ్యాహ్నం	-03.00 గంటలకు	వేద సభ
మధ్యాహ్నం	-04.00 గంటలకు	వస్త్రదానం

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676